చీరాల

ప్రాంతీయ విద్యా నివేదిక

# బాలలకు ద్వీగుణీకృతమైన బరువు బాధ్యతలు: మత్స్యకారులలో జీవనోపాధి మరియు విద్యాభ్యాసము

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్
బెంగళూరు

# బాలలకు ద్విగుణీకృతమైన బరువు బాధ్యతలు: మత్స్యకారులలో జీవనోపాధి మరియు విద్యాభ్యాసము

*ప్రాంతీయ విద్యా నివేదిక*

*చీరాల, ఆంధ్రప్రదేశ్*


**నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ క్యాంపస్

బెంగళూరు 560 012 ఇండియా

© నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్
2002

*ప్రకాశకులు*
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ క్యాంపస్
బెంగళూరు 560 012

*ఈ నివేదిక యొక్క ప్రతులు క్రింది విరునామా వద్దపొందవచ్చును.*
కంట్రోలర్
నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ క్యాంపస్
బెంగళూరు 560 012
దూరవాణి 080 3604351

ISBN 81-87663-43-X

NIAS Special Publication ~~13~~ 15-2002

Typeset & Printed by
వెర్బా నెట్‌వర్క్ సర్వీసస్
138, కోజి అపార్ట్‌మెంట్స్
8వ మెయిన్, 12వ క్రాస్,
మల్లేశ్వరం, బెంగళూరు 560 003
దూరవాణి 3346692

ఈ సంగ్రహమైన నివేదిక, ప్రాథమిక విద్యపై, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ (National Institute of Advanced Studies) బెంగళూరుకు చెందిన సమాజశాస్త్ర, మానవ గణవర్ణనా శాస్త్ర విభాగములు నిర్వహించిన పరిశీలనలో ఒక భాగం. అక్టోబరు 1999, నవంబరు 2001 మధ్యకాలంలో దీనికి సంబంధించిన క్షేత్రపరిశోధన ఈ క్రింద సూచించిన ఆరు ప్రాంతాలలో నిర్వహింపబడినది.

జాన్‌పూర్ మండలం (ఉత్తరాఖండ్), జైపూర్ (రాజస్థాన్) ఖాతేగ్రాహ్ మండలం (మధ్యప్రదేశ్), బెంగుళూరు (కర్నాటక), తంజావూరు (తమిళనాడు) మరియు చీరాల (ఆంధ్రప్రదేశ్), ఈ అన్ని ప్రాంతలకు చెందిన ఒక సమిష్టి నివేదిక విడిగా పొందవచ్చును.

ఈ ప్రాంతీయవిద్యా నివేదిక ముఖ్య ఉద్దేశము, పరిశీలన జరుపబడిన సంఘ సదస్యులతో, ఈ పరిశీలన తీర్మానాలను పంచుకొని, వారితో వారి ప్రాథమిక విద్యా విధానము పై చర్చలను ఉద్భవింప చేయటయే. అందువలన, ఈ నివేదిక ముఖ్యంగా, ఆ ప్రాంతంలోని పాఠశాలలు, విద్యా విధానపు స్థితిగతులు, వివాదములను ముఖ్యంగా వివరింపచేస్తుంది. ప్రతి ప్రాంతంలోనూ ఆయా సమాజపు సదస్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు, తల్లిదండ్రులు, విద్యాశాఖకు సంబంధించినవారు, ప్రాథమిక విద్యనుప్రోత్స హించుటలో ఆసక్తికల ఇతరులు, ఈ నివేదికను సహాయకారిగా గుర్తింపగలరని మా ఆశయం.

ఈ క్షేత్రపరిశోధను, ఖాదర్ భాషా (ప్రస్తుతము GREENS, బంగోలు, వారితో ఉన్నారు,) అక్టోబర్ 1999 నవంబరు 2001 మధ్యకాలంలో నిర్వహించిరి. PREPARE సంస్థ దీనికి సంబంధించిన ద్వితీయ పరిశీలనకు సహాయ సహకారాలనందచేసింది. పియూష్ ఆంథోని, మరియు డా. సి. ఉపేంద్ర ఈ క్షేత్రపరిశోధను ఆరంభింపడంలో సహాయపడిరి. సరితా తుకారాం, ద్వితీయ క్షేత్రపరిశోధనలో విషయాలను సేకరించి, నివేదికను తయారు చేయడంలో సహకరించారు. ఈ నివేదికకు తెలుగు అనువాదం వసంతామూర్తి సమకూర్చారు. సవితాశాస్త్రి విషయాలను క్రమబద్ధంగా తయారు చేసారు. కళాసుందర్ నివేదికను సంపాదకించారు. వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా బాలలందరికీ, విద్యార్థులకూ, చదువు మానేసిన బాలలకు కూడా, ప్రధానో పాధ్యాయులకు, అధ్యాపకులకూ, తలిదండ్రులకు, ఈ పరిశీలనలో పాల్గొన్న మిగతా ప్రజలకూ, వారి సమయాన్ని వెచ్చించినందుకూ, వారి ఓపికకూ మరియు వారు సమాచారాన్ని అందించినందుకూ ధన్యవాదాలు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ (National Institute of Advanced Studies, NIAS) బెంగళూరు మరియు స్పెన్సర్ ఫౌండేషన్, (Spencer Foundation), చికాగో, వారు ఈ పరిశీలనకు సహాయ సహకారాలనిచ్చారు. ప్రాంతీయ విద్యానివేదికను రూపొందించడానికి నిధులను కేనెడియన్ ఇంటర్నాషనల్ డెవలప్‌మెంట్ ఏజెన్సి (Canadian International Development Agency, CIDA Canadian High Commission, New Delhi), కెనెడియన్ హైకమిషన్, న్యూఢిల్లీ వారు అందచేసారు.

జనవరి 2002

ఏ. ఆర్. వాసవి
NIAS, బెంగళూరు.

# బాలలకు రెండింతల బరువు బాధ్యతలు: మత్స్యకారుల సంఘంలో జీవనోపాధి మరియు విద్యాభ్యాసం

పదేళ్ళ జలా శ్రీనయ్య తనకు విద్య ఎందుకు అవసరమో వివరించి చెప్పగలడు. కాని, పాఠశాలకు వెళ్ళడు. అతడు చెప్పినట్టుగా - మాకు చదువు ఎందుకు అవసరం అంటే, తుఫానుసమయాల్లో జాలర్లు సముద్రంలో తప్పిపోయి, గుర్తుతెలియని ప్రాంతాలకు కొట్టుకు పోతారు, మాకు వ్రాయడం, చదవడం వస్తే, మా క్షేమ సమాచారాన్ని ఇంటివాళ్ళకు తెలియ పరచటానికివీలవుతుంది. మాకు చేపలు పట్టడం మాత్రమే తెలుసు, నేను 50 కంటే ఎక్కువ చేపల జాతులను గుర్తించగలను. నాకు పడవలు, సముద్రాల గురించి అన్నివిషయాలు తెలుసు. కాని ప్రస్తుతం చేపలుపట్టడం పడిపోయింది. అందుల్ల మాకు పనిదొరకడం కష్టసాధ్యమయింది. మాకు వేరే ఏ పనినయినా ఎలా చేయాలో తెలియదు. ఒకవేళ మేము చదువుకొనివుంటే ఏ మంచుగడ్డల కార్ఖానాలోనో నెలజీతంతో ఒక ఉద్యోగం దొరికేది. ఈ చేపల వ్యాపారం తగ్గుముఖం పట్టిన సమస్యే కాక, వడ్డి వ్యాపారుల నుండి, పడవలు కొనడానికై, ఎక్కువ వడ్డీలతో అప్పులు తీసుకున్నాం. కాని మాకు పడవలు కొనిపెడతానని మాటిచ్చిన మనిషి మోసం చేసాడు. దాంతో మాకు పడవలూ లేవు, డబ్బూలేదు. ఇప్పుడు వడ్డి

వ్యాపారస్థుడికి ఎక్కువ మొత్తంలో అప్పు బడ్డాము. ఆ అప్పులు తీర్చడానికోసం కుటుంబంలో ప్రతి మనిషి సంపాదించవలసి వస్తూంది. అందువల్ల బడికి పోవడానికి డబ్బులేదు.

ఈ పదేళ్ళ బాలుని వ్యాఖ్యానం సమాజపు అంచుల్లోని, ఆర్థికంగ వెనుకబడిన, రాజకీయంగా అణగారిన మత్స్యకారుల జాతులలోని పిల్లలకు విద్యావకాశాలు లేకపోవడంతో కలిగిన అనుభవాలను సంగ్రహంగా వివరిస్తుంది. సంప్రదాయిక వృత్తిని పూర్తిగా దక్కించుకోలేకపోవడం, తమ పిల్లలకు విద్యావకాశాలు కల్పించలేక పోవడం వారి అననుకూలతలు. దినికితోడు, ప్రతి కుటుంబమూ ఒక నిర్ధారణను ఎంపిక చేసుకోవాలి - సంప్రదాయకమైన వృత్తివిద్యను కొనసాగించడమా లేక పాఠశాలలో బోధించు విద్యను అభ్యసించడమా అని. చాలామంది పిల్లలు ఈ విధమైన మీమాంసను, అనానుకూలతను ఎదుర్కొంటూ జాలా శ్రీనయ్యలాగే తమ అభిప్రాయలను వెలిబుచ్చుతున్నారు. వారు విద్యావంతులై కొత్త జీవితాన్ని పొందాలని కోరుకుంటున్నారు. ఆ విధంగా చేయలేక పోవటం వాళ్ళకు చాలా బాధాకరంగావుంది.

రాష్ట్రప్రభుత్వపు కార్యక్రమాలు, ప్రత్యేకంగా అవి సామూహిక విద్యాపథకాలపై ప్రాముఖ్యం వహించికుండా ఇటువంటి బడుగు వర్గాల ప్రత్యేక అవసరాలను గుర్తించలేక పోతున్నాయని పై పరిస్థితులు వివరిస్తున్నాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 1989 సంవత్సరం నుండి, అక్షరాస్యత, విద్యాభ్యాసాలను మెరుగుపరచే ఎన్నో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తునది. కొన్ని కార్యక్రమాలు కొత్తగా ఉత్సాహాన్ని కలిగించేవి, మరికొన్ని పాఠశాలల వసతులను బాగుపరచేవి, ఇంకాకొన్ని ప్రజల భాగ స్వామ్యాన్ని పెంచేవి, అంతేకాక ఉపాధ్యాయుల శిక్షణలో నూతన పద్ధతులు[1] ప్రవేశపెట్టినవి - మొదలైనవి.

1. పాఠశాలలో బోధనా పద్ధతులు, వాటినాణ్యత పెంపొందించడానికి 1989సం.లో APPEP ప్రవేశపెట్టబడినది. ఉపాధ్యాయుల శిక్షణ, తరగతిగదుల నిర్మాణము, వ్యయముగువనరులను పాఠశాలలకు సమకూర్చుట ఈ కార్యక్రమపు ప్రాముఖ్యమైన పనులు. 1996 సం. లో ప్రవేశ పెట్టబడిన DPEP 2వ మెట్టులో ప్రకాశం జిల్లా ఒకభాగం. మొత్తం విభాగానికి డి.పి.ఈ.పి చెప్పుకోదగ్గ సేవ చేసింది. ఉదాహరణకు చీరాలలో 313 కొత్తపాఠశాలలకు, 151 ఇతర పాఠశాలలకు చదువు అనే పత్రికను అందచేసింది, పాఠశాల విద్యాసమితులు స్థాపించడానిప్రోత్సహించింది. ఇవి గ్రామ విద్యాసమితులకు బదులుగా ఏర్పడినాయి.

అయినా, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మత్స్యకారులవంటి అట్టడుగు వర్గాల వారిని, అతి బీదవారిని, వారు, వారి పిల్లలు అనుభవించు ప్రత్యేక ఇబ్బందులనూ గుర్తించడంలో విఫలమయ్యాయి. జీవన రేఖ చెదిరి పోయిన ఈ మత్స్యకారుల జాతి, రెండంచులు పదునుగనున్న కత్తివలె, ఒకవైపు తమ స్వతంత్ర జీవనావిధానాన్ని కోల్పోతూ, మరొకవైపు ఆధిక్యవర్గాల వల్ల వెనుకకు తోయబడుతున్నారు. దీని ఫలితంగా, విద్యాభ్యాసం అందకపోవడంతోపాటు, అనేక అనానుకూలతలు పలుమార్లు సంభవిస్తూ, ఆ వర్గపు బాలలు సులభమార్గంలో బలిపశువులుగా మారుతున్నారు.

## చీరాల మండలం ప్రకాశం జిల్లా

1970 సంవత్సరంలో, గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లా విభాగాలనుండి ఏర్పడిన ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ కోస్తాప్రాంతంలో వుంది. ఆంధ్రరాష్ట్రం లోని కోస్తాప్రాంతాలు చాలా సారవంతమైనవిగాను ఫలవంతమైనవిగానూ చెప్పబడినా, ప్రకాశం జిల్లా మెఱక ప్రాంతంలోవున్నందున కరువుప్రాంతంగా గుర్తింపబడింది. రాష్ట్రంలోని సాధారణ వర్షపాతం 925మి.మీ అయితే, ఈ జిల్లాలోని సాధారణ వర్షపాతం 725 మి.మీ మాత్రమే. ప్రకాశం జిల్లాలో 29 శాతం భూభాగం మాత్రమే వ్యవసాయ[2] యోగ్యమైనది. ఎక్కువ భాగం ప్రజలు ఇక్కడ భూమిలేని వారవడంవల్ల, వారు వలసపోవడంవంటి వివిధరకాలైన ఉపాయలతో నిలదొక్కుకోవలసి వుంటుంది. 120 కి.మీటర్ల అంచుతో ఈ ప్రాతం తరచూ తుఫానుకు గురవుతూ, ఈ ప్రాంతం ఇంకా దిజారిపోవడానికి తోడ్పడుతూంది.

చీరాల ఒక పెద్ద ప్రత్తిబాగుచేసే కేంద్రం, నూలు వస్త్రాలకు మంచి వ్యాపార కేంద్రం. ఇక్కడ రెండు ప్రైవేటు కార్ఖానాలు మాత్రమే ఉన్నాయి. అందులో

2. న్యాయ పట్టపు మేల్కొలుపులో మార్కాపురం పలక కార్ఖానాలలో బాల కార్మిక వ్యవస్థ ఆర్. విద్యాసాగర్, కె. సుమన్‌చంద్ర వై. గంగిరెడ్డి NLI పరిశోధనా విభాగం, క్రమసంఖ్య 012య2002 వి.వి. గిరి కార్మిక విద్యాలయము, క్రొత్తఢిల్లి 2000.

ఒకటి కొంతమందికి మాత్రమే ఉద్యోగాలిచ్చిన పొగాకు కంపెని. మెఱక భూములు విశాలంగా ఉండి, అక్కడక్కడ మాత్రమే లాభదాయక మైన వ్యాపార పంట భూములు చిన్న చిన్న ప్రమాణాలలో ఉండటం వలన, వ్యవసాయాభివృద్ధి ఇక్కడ హెచ్చుతగ్గులతో వుంటుంది. అభివృద్ధి చెందని వ్యవసాయం తోనూ, తగ్గుముఖంలోవున్న చేపలవ్యాపారం తోనూ, చాలీచాలని కార్ఖానాల తోనూ, చీరాల మండలం జిల్లాలోని ఒక అభివృద్ధిలేని భాగం. ఈ కారణాల వల్లనే ప్రభుత్వం చీరాల మండలం లోని వాడరేవు లో ఒక ఓడల్ని విరిచి వేరువరచే [3]కార్ఖాన స్థాపించాలని ఆలోచిస్తోంది.

## ప్రకాశం జిల్లాలో అక్షరాస్యత విలువలు మరియు ప్రాథమిక పాఠశాలల స్థితిగతులు

జిల్లాలో అక్షరాస్యత విలువలు 1991 సంవత్సరంనుండి మెరుగు పడ్డాయి. 1991లో అక్షరాస్యత విలువలు మొత్తంమీద 40శాతం మాత్రమే (53శాతం పురుషులు, 27శాతం స్త్రీలు), ఉండగా ప్రస్తుతం 2001 సం.లో. 57శాతం (69శాతం పురుషులు, 45 శాతం) స్త్రీలువుంది. 24 శాతం లింగ వ్యత్యాసములో స్త్రీల అక్షరాస్యత ఇంకాచాల తక్కువగా వుంది. జిల్లాలో పాఠశాలల వసతులు, నమోదైనవారి సంఖ్య గుర్తింపదగినట్టుగా మెరుగైనదానికి కారకాలైన ఎ.పి.పి.ఇ.పి. డి.పి.ఇ.పి. అను కనీసం రెండు కార్యక్రమాలు ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞలు తెలుపవలసివుంది. డి.పి.ఇ.పి. వివరాలు చాలా ఎక్కువ నమోదునంఖ్యలను హాజరు క్రమాన్ని (95శాతం) నమోదు చేసినాకూడా (పాఠశాలలు జిల్లాలమేరలో ఈ అంకెలు ఎంతమట్టకు అతిశయంగా చెప్పబడతాయొ తెలిసిందే). సమాజంలో అన్నివర్గాల ప్రజలలోనూ, విద్యయొక్క ఆవశ్యకత, విద్య గురించి ప్రజ్ఞ ఎక్కువగా ఉన్నదన్నది సత్యము. పాఠశాలల సంఖ్య పెరిగినా అన్ని గూడెములలోను పాఠశాలలు ఉన్నా ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తుల గురించిన సమస్యలు ప్రాథమిక మాధ్యమిక ఉన్నత పాఠశాలల సంఖ్యలలో అసమానతలు ఉండనేవున్నాయి.

3. ఈ కార్ఖానాను నిర్మించడంవలన పరిసరాలు కాలుష్యమౌతాయంటూ వివిధ సభలకు చెందినవారి దీనిని అడ్డురావడం వలన ఈ పథకాలు వివాదాస్పదాలుగా మారాయి.

ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తులు ప్రాథమిక పాఠశాలలో 1:54 గానూ, ప్రాథమికోన్నత పాఠశాలలో 1:44గానూ హెచ్చుగానే వుంది. ఈ నిష్పత్తులలోని బేధాలు ప్రాథమిక విద్య తర్వాత ఎక్కువ శాతం బాల [4]కార్మిక వ్యవస్థలో ఇమిడిపోవడాన్ని సూచిస్తుంది.

## మత్స్యకారుల జాతులు

*ప్రకాశం జిల్లాలో దాదాపు 67,550 [5]జనాభాతో 49 మత్స్యకారుల* గ్రామాలున్నాయి. ఇది రాష్ట్రంలో అతిపెద్ద సంఖ్య. ఈ గ్రామంలో చాల మంది పట్టపారు లేదా పట్టపు, పల్లికారు మరియు వాడబల్జి జాతులకు చెందిన మత్స్యకారులే. ఇవన్ని వెనుకబడిన కులాలుగా గుర్తింపబడినాయి. వాడబల్జ, పల్లికార్లు తెలుగు మాట్లాడేవారుకాగా, పట్టపార్లు తమిళనాడునుండి వలసవచ్చినవారు. తెలుగు తమిళము కలిసిన భాషమాట్లాడుతారు. వాడుబల్జివారు కూడా ఈ ప్రాంతానికి వలసవచ్చినవారే. చీరాల ప్రాంతాన్నివారు తాత్కాలిత నివాసంగా పరిగణిస్తారు.

మత్స్యకారులతో పనిచేయు ఒక రాష్ట్రేతర సంఘము (NGO) PREPARE నిర్వహించిన పరిశీలన ననుసరించి, ప్రకాశం జిల్లాలోని చీరాల వెట్టపాలెం, చిన్నగంజాం మండలాల మొత్తం జనాభా 30448. ఇందులో 62శాతం మత్స్యకారులు, 18 శాతం యానాదులు, 19శాతం ఇతర జాతులకుచెందినవారు. మత్యకారులందరినీ వెనుకబడిన తరగతికి చెందినవారిగా పరిగణిస్తారు. మిగతా వెనకబడిన వారితోకలిసి వారు ఈ గ్రామాలలోని ప్రజలలో 70 శాతంగా లెక్కించబడతారు. 19 శాతం షెడ్యూల్డుకులాలు (SC) షెడ్యుల్డుతెగల (ST) వారుకాగా, 10 శాతం పైవర్గాలు లేదా ఇతర కులాలకు చెందినవారు. ఈ పరిశీలన ప్రకాశం 75 శాతం నిరక్షరాస్యులనీ, 9.6 శాతం సంతకాలు మాత్రమె చేయగలవారని, 15.19 శాతం చదువుకున్న వారనీ తెలియపరుస్తూంమది.

4. గ్రామా న్యాయచట్టపు పేల్గెలువులో మార్కాపురం పలక కార్ఖానాలలో బాలకార్మిక వ్యవస్థ అర్. విద్యాసాగర్ సుమన్ చంద్ర, వై. గంగిరెడ్డి NLI పరిశోధన విభాగం క్రమసంఖ్య 012య2000 వి.వి. గిరి కార్మిక విద్యాలయము న్యూఢిల్లీ 2000
5. బాల కార్మికులు ఆరోగ్యము మరియు విద్య రొయ్య చెఱువుల దగ్గరలో నివసించే బాలల పై ఒక పరిశీలన పి.వి. చలపతిరావు, మరియుఎం. మహాపాత్ర UNICEF హైదరాబాదు2000

## తగ్గుముఖంలోనున్న ఆర్థిక పరిస్థితులు

మత్స్యకారులకు చేపల వ్యాపారమే ప్రముఖమైన, సంతృప్తికరమైన జీవనాధారంగా వుండేది. కానీ 1990 మధ్యకాలం నుంచి చెప్పుకోదగ్గ మార్పులు వచ్చాయి. మొదటిదిగా, ఆర్థికసరళీకృతావిధానాలవలన, యాంత్రిక ట్రాలర్ల ప్రవేశించాయి. వీటివలన చేపల నిలువ పడిపోతూవచ్చింది. ప్రముఖంగా ఎగుమతికోసం చేపట్టిన రొయ్యల చెఱువులు, రొయ్యల ప్రత్యుత్పత్తి, పెంపకాలతో పరిసరాలను నీచమైన స్థితికి దిగజార్చడమేకాక, ఎంతోమంది మత్స్యకారులను ఈ చెఱువులలో కూలీలుగా మార్చివేసింది. తరువాత కాలంలో ఈ రొయ్యల పెంపకాన్ని నిషేధించడంవల్ల చెఱువులు ఎడారుల్లా ఎవరూ పట్టించుకోనివిగా మిగిలిపోయినా, పరిసర భూముల హీనస్థితి అదే విధంగా వుండి, కోస్తా ప్రాంతంలో చేపల నిలువ తగ్గడానికి కారకమైంది. తుఫాను తాకిడికి తట్టుకోగలిగిన రక్షణ కొరకై ప్రభుత్వం చేపట్టిన నీలగిరి వరున చెట్లు పెంపకం వల్ల, మత్యకారులు శ్రీ కృష్ణ భూమి (సముద్రానికి, వ్యవసాయ భూమికి మధ్యనున్న ప్రాంతం) ని నష్టపోవడమే కాక, ఈ భూమి ఉపయోగార్థమై, నష్టపరిహారార్థమై ఎన్నో తగాదాలు ప్రజల మధ్యఉత్పన్నమయ్యాయి.

దీనికి తోడు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకం ప్రకారం, సముద్రంలోని చేపల సంపత్తిని పునరుత్పత్తి చేసే నిమిత్తమై, చేపలప్రత్యుత్పత్తి కాలమైన ఏప్రిల్, మే నెలలలో చేపలను పట్టడం నిషేధించడమైనది. మిగత కాలంలో చాల నెలలు అనువైనవి కాక పోవడంతో మత్స్యకారులు సంవత్సరంలో 2నెలలు మాత్రమే విజయవంతంగా చేపలు పట్టగలుగుతున్నారు. దీనిఫలితంగా వారు మిగతా చేపలుపట్టే ప్రదేశాలకు వలసపోవడం లేదా వేర్వేరు ప్రాంతాలలో ఉద్యోగాలు వెదుకుతూ పోవడం తప్పని సరి అయింది. పనులకోసం వలసపోవడం (దేశాలువట్టిపోవడం) బాగా విస్తారంగావున్న అలవాటు. చదువుకొనే పిల్లలు ఇలా వెళ్తున్న తలిదండ్రులననుసరించడం వాళ్ళు ఎక్కువగా పాఠశాలకు హాజరు కాకపోవడాన్ని వివరిస్తుంది.

జీవనాధారామైన చేపలు పట్టడం తగ్గు ముఖంగా ఉండడం, మత్స్యకారులు, వివిధ వృత్తులు, వృత్తిమార్గాలు ఏర్పరచు కావడానికి దారితీసింది. పురుషులు పట్టణాలలో రోజువారి కూలీలుగానో, వ్యవసాయకూలీలుగానో, స్త్రీలు, పిల్లలు అధికంగా వ్యవసాయ కూలీలుగానూ ఇమిడిపోతున్నారు. చాలమంది స్త్రీలు నాటుమళ్ళకాలంలోనూ, కోతల కాలం లోనూ కూలీలుగా వెళ్తున్నారు. వెనువెంటనే పిల్లలు వారి తలిదండ్రులను అనుసరిస్తారు.

## కులాల సంఘాలు

పంచాయతి మరియు కాపు పద్ధతులు : పట్టపువారికి వారసత్వపు నాయకత్వ కుల సంఘాల పద్ధతి కలదు.

ఒక గూడెం లేక కొన్ని కుటుంబాల ఒక సమూహానికి గల పెద్దను కాపు అందరు. ఇతనికి ఇంకా ఇద్దరు కాపులు సహాయకులుగా ఉందురు. ఒకరు సహాయకాపు, మరొకరు వార్తలనందచేయు సమ్మిడిగా హోదాకలిగిన వారు. కాపు ముఖ్యంగా, అంతర్వ్యవహారాలను. గ్రామాల మధ్య తగాదాలను తీర్పువిషయములతో సంబంధము కలిగివుండి, ఆ కులంలోని సామాజిక, ఆచార వ్యవహారాలన్నిటికి పెద్దగా వ్యవహరిస్తూంటాడు. స్త్రీలు కాపులుగా వ్యవహరించడానికి వీలులేదు. వారు ఏ రకమైన నిర్ణయం తీసుకునే కార్యక్రమం లోనూ పాల్గొనలేరు. ఇటీవలిదాకా వారు గ్రామంలోని దేవాలయ ప్రవేశం చేయడానికి వీలుండేదికాదు. ఈ కులాలలో కాపుపద్ధతి చాలా ధృడంగా నాటుకొని వుండటం వలన, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పంచాయతీ వ్యవస్థ బాహ్యంగా, ఏమాత్రం అర్థంలేకుండా వుండిపోయింది. అంతేకాక, ఆర్థికంగా వెనుకబడి, భౌతికంగా వేర్పాటు పొందడంవలన, చాలమటుకు జాలర్ల గూడెములు పంచాయతిలలో చలాకీగా పాల్గొనలేకుండాతో సినేయబడుతున్నాయి. ఈ విధమైన వేర్పాటుకు ఫలితంగా, పట్టపు జాతి గూడెం వాళ్ళు అకేంద్రీకృత అభివృద్ధి నిధులనుండి ఏ మాత్రమూ ప్రయోజనం పొందలేదు. అంతేకాక, కనీసం, రాజకీయకారణాలకుగానీ, రాజకీయ నాయకుల ఆశయాలకుగానీ నోచుకోలేదు.

ఈ విధంగా పంచాయతి నుండి విడిపోవడం, కాపులు, తలిదండ్రులు పంచాయితీలు, పాఠ శాలలకు సంబంధించిన విషయాలలో నిర్లక్ష్యం వహించడం వల్ల తెలుస్తుంది. కాపులు, తల్లిదండ్రులు పంచాయతితో గాని, గ్రామంలోని ఉపాధ్యాయలతోగాని పాఠశాలకు సంబంధించిన సమస్యలెప్పుడూ చర్చించలేదు.

సంప్రదాయ బద్ధంగా లేని సంఘలలోనూ, కొత్తసంఘలలోనూ, మత్స్యకారులు, సభ్యులుగా అత్యల్పంగా నమోదు చేసుకుంటారు. కొన్ని ప్రభుత్వేతర సంఘాలు మత్స్యకారులకోసం స్వసహాయసంఘాలు, రాబడికలిగిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా, వివిధ కార్యక్రమాలలోనూ, సంఘాలలోనూ పాల్గొనే హక్కు వీరికి చాలా తక్కువగా వుంది. మహిళామండలులు కొన్ని గూడెములలో చాలా చురుగ్గా పనిచేస్తున్నాయి. స్త్రీలు వారి సమస్యలను విన్న వించుకోవడానికి రామచంద్రాపురంలోని మహిళామండలి చక్కగా ఉపయోగ పడుతుంది. ఉదాహరణకు రామచంద్రాపురం మహిళామండలి చెప్పిన ప్రకారం అక్కడ పాఠశాల ఉపాధ్యాయుడు మంచివారు కాదని పిల్లలు ఫిర్యాదు చేసినందువల్ల, అతనిని మార్పించడానికి కృషిచేసామన్నారు.

ప్రస్తుతం అక్కడ ఇద్దరు అంకితమైన ఉపాధ్యాయులున్నారు. పాఠశాల బాగా నడుస్తొంది. ఈ మహిళామండలి డబ్బువ్యవహారలలోకూడా, వడ్డీవ్యాపారులవద్ద ఋణాలిప్పించడం, అప్పులు తీసుకున్నవాళ్ళు అప్పులు తీర్చడంలోనూ, సహాయం అందిస్తొంది. రాష్ట్రప్రభుత్వం చేపెట్టిన జన్మభూమి కార్యక్రమం ఈ ప్రాంతంలో నడిపించినట్టుగా వున్నా, మత్స్యకారులు ఇందులో చురుగ్గా పాల్గొనలేదు.

## బాలల సంక్షోభావము మరియు విజ్ఞాన పరంపర

సంప్రదాయాలతోనూ, ఆచారాలలోనే కలిసిపోయిన మత్స్యకారుల జీవనోపాధులు వారి పిల్లల సంక్షోభావములోనూ, సంప్రదాయ బద్ధమైన జీవనోపాధిలో తర్ఫీదు ఇవ్వడంలోనూ బలమైన ప్రభావాన్ని చూపుతూంది. పిల్లలు-మొగపిల్లలు, ఆడపిల్లలు కూడ చేపలు పట్టడంతో సంబంధమున్న వివిధ రకాలైన పనుల్లో

కలుగచేసుకుంటారు. మొగపిల్లలు తండ్రులు, పినతండ్రులు, మామలను చేపలవేటలో అనుసరిస్తారు. ఆసమయంలో వీరు, సముద్రం, చేపల రకాలు, వాటిప్రత్యుత్పత్తి విధానాలు, చేపలు పట్టేవివిధ విధానాల గురించి నేర్పబడుతారు. దీనికి తోడు మొగపిల్లలు పడవలు, వలలగురించి, వాటిని కాపాడుకోవడం మరమ్మత్తు చేయడం కూడా నేర్చుకుంటారు. ఇటువంటి శిక్షణవల్ల చాలామంది, ముఖ్యంగా మొగపిల్లలు చేపలవ్యాపారం గురించి వాటి ప్రస్తుత సమస్యల గురించి, చక్కగా వివరించగలరు. ఆడపిల్లలు వాళ్ళ తల్లులకు చేపలు పోగు చేయడం, ఎండబెట్టటం, పోట్టుతీయటం వంటి పనుల్లో సహాయం చేస్తూ పారంపరిక జీవనోపాధిలో పాల్గొంటారు. కానీ వారు ప్రత్యక్షంగా చేపలు పట్టే విధానానికి దూరంగా వుంచబడుతారు. అయితే, ఆడ పిల్లలు ఇంటి వ్యవహారాలను చక్కగా చూసుకోవాలని ఆశిస్తారు తలిదండ్రులు, ఆడపిల్లలు ఇంటివ్యవహారాలను నిర్వహించే సామర్థ్యానికి చాలా ప్రాముఖ్యం ఇస్తారు.

## లింగపరమైన సంబంధాలు ఆడపిల్లల విద్యావకాశాలు

స్త్రీలలోని అతితక్కువ స్థాయి అక్షరాస్యత, ఎక్కువమంది ఆడపిల్లలు చదువు మానేయడం వంటి సత్యాలు, వారి తక్కువ స్థాయి సామాజిక, సంప్రదాయిక ప్రమాణాలు, మత్స్యకారుల సంస్కారంలో స్త్రీలకున్న స్థానాన్ని తెలియ చేస్తుంది. పట్టపు వారిలో స్త్రీలు, ఆడపిల్లలు మతసంబంధమైన ఆచారవ్యవహారలలో పాల్గొనడానికి వీలులేదు. ఈ పద్ధతులనుల్లంఘించిన వారు శిక్షకు పాలువడుదురు. స్త్రీపురుషలిద్దరికీ, విడాకుల తర్వాతకానీ, దంపతులలో ఒకరు చనిపోయిన తర్వాతకానీ పునర్వివాహానికి వీలున్నాకూడా, స్త్రీలు వేరు జాతివారిని వివాహమాడితే వారిని జన్మతః వున్న జాతినుండి బహిష్కరిస్తారు. కానీ పురుషుడు వేరు జాతి స్త్రీని వివాహమాడినప్పుడు ఆమెను ఈ జాతిలోనికి కలుపుకుంటారు. అతనికి ఏ మాత్రమూ శిక్షవుండదు. ఇటువంటి శాస్త్రాలు, సామాజిక పద్ధతులలో ని వారి సాంఘిక అధికార నిర్మాణాలలో పాతుకొని వున్నాయి. కాపులుగా పురుషులు చేసిన శాసనాలను స్త్రీలు శిరసా వహించినా, స్త్రీలు కాపులుగా వ్యవహరించడానికి వీలులేదు.

వివాహాలు, కుటుంబ నిర్మాణాలు స్వతంత్రమైన పెళ్ళిజంటలపై ఆధారపడివుంటుంది. వివాహం అయిన వెంటనే నూతన వధూవరులు తలిదండ్రులనుంచి విడిపోయి కొత్తసంసారాన్ని మొదలుపెడతారు. ఈ బాధ్యతను నిర్వహించడానికి ఆడపిల్లలకు చాలాచిన్న వయసునుండే వంటచేయడం, ఇల్లు చూసుకోవడంలో శిక్షణనిస్తారు. దీని ఫలితంగా, ఆడపిల్లలకు సంబంధించినంతవరకు, చదువుకంటె ఇంటిపనులకే ప్రాముఖ్యమిస్తారు.

ఎంతోమంది, ముఖ్యంగా స్త్రీలు, కట్నాల పద్ధతి బాగా విస్తారంగా అలవాటులోనికి వచ్చినట్లూ, కట్నాల మొత్తం బాగా ఎక్కువైనట్లూ, ఆరోపిస్తున్నారు. ఈ పద్ధతి మొదట్లో లేకపోయినా ప్రస్తుతం కట్నాలు లేకుండా ఆడపిల్ల పెళ్ళిచేయడం అసాధ్యంగా పరిణమిస్తూంది. కట్నం మొత్తం 5,000 రూ. లనుండి 50,000రూల వరకు వుంటుంది. కానీ, కట్నపు మొత్తాన్ని ఎప్పటికీ నూతన వధూవరుల ఇద్దరి పేర్లతోనూ కలిపిపెడతారు.

## విద్యాపరమైన జాగృతి, నిర్వహణ

మత్స్యకారులు చదువు దానివల్ల వచ్చే లాభనష్టాల గురించి తీక్షణమైన బేధాభిప్రాయాలలోవున్నారు. పెద్దలలో చాలమంది మత్స్యకారులు బడికి వెళ్ళిచదువుకోవడం వల్ల వచ్చే ఉపయోగాలను నిరసించినా, మిగతావారు ముఖ్యంగా స్త్రీలు, చేపల వ్యాపారం పడిపోతున్న తరుణంలో విద్యయొక్క ప్రాముఖ్యాన్ని నమ్ముతున్నారు. చదువును నిర్లక్ష్యం చేయడానికి, చేపలుపట్టడం వారి ఏకైక జీవనాధారంగా ప్రాముఖ్యం పొందడమేకాక, వారికి ప్రత్యేక గుర్తింపు, స్వశక్తిమీద నమ్మకం కలిగించడం కూడా కారణంకావచ్చు. అంతేకాక, చదువును ఉద్యోగంతో ముడిపెడుతూ, చాలామంది పెద్దలు, పేదప్రజలకు ఉద్యోగాలురావడం చాలా కష్టమని అంటున్నారు. చాల మంది పెద్దలు, వారి పిల్లలు ప్రాథమిక విద్యనభ్యసించిన తర్వాతకూడా, చేపలు పట్టడానికే తిరిగి రావలసివస్తూందనీ, అందువల్ల చదువు కోసం గడపిన సంవత్సరాల కాలం వృథా అవుతూందని అంటున్నారు.

విద్యపట్ల ఈ విధమైన ప్రవృత్తులు, విధానాలు, గురించిన బేధాభిప్రాయాలు చీరాలలోని రెండు గూడెములలో స్పష్టమయింది. రామచంద్రాపురంలోని సముదాయము, వాళ్ళగ్రామంలోని క్రింది స్థాయి విద్యాప్రమాణాన్ని గుర్తించగలిగినా, రుద్రమామపురం ప్రజలు అక్కడ పాఠశాలలో తక్కువ సంఖ్యలో నమోదు కావడం, నమోదయినవారందరూ చదువు కొనసాగించకపోవడం, గురించి ఏమాత్రమూ పట్టించుకోవడం లేదు. రుద్రమామపురంలోని పాఠశాల 25 సంవత్సరాల క్రితం స్థాపించబడినది. ఇది ఒకేఒక గదిలో వివిధ తరగతుల 30మంది విద్యార్థులుంటున్న పాఠశాల. ఆ పాఠశాలకున్న ఒకేఒక ఉపాధ్యాయుడు, అన్నితరగతులకూ, ఒకేసారి పాఠాలు చెపుతూంటాడు. మేము ఆ పాఠశాలకు [6]వెళ్ళినప్పుడు నమోదైన 43 మంది పిల్లలలో 23 మంది మాత్రమే హాజరైనారు. పాఠశాల పనిచేసే సమయంలోనే చాలామంది పిల్లలు వేర్వేరు పనుల్లో నిమగ్నమైవుంటారు. ఆడపిల్లలు ఇంటి పనుల్లోను మొగపిల్లలు వాళ్ళతండ్రులకు వలల మరమ్మత్తులో సాయపడడంలోనూ. అయినప్పటికీ ఈ గ్రామపు మొగపిల్లలు చాలమంది ఇతర మండలాలలోని వసతి గృహాలలోవుండి చదువుకుంటున్నారు. పిల్లలు-ముఖ్యంగా మొగపిల్లలు మత్స్యకారులకు చదువు కొనసాగించడం ఎందువల్ల కష్టసాధ్యమో వాళ్ళ తల్లి తండ్రుల అభిప్రాయాలనే, ప్రతిధ్వనిస్తూ వినిపిస్తారు. 10సంవత్సరాల చోక్కాబాబు చెప్పినట్టు విద్య మాకులానికి ఉపయోగంలేదు. చదువుకున్న తర్వాత ఉద్యోగాలకోసం మేము 50,000రూ.లు ఇవ్వలేము. అదేమొత్తాన్ని పెట్టి వలలుకొంటే కనీసం చేపలుపట్టి దాన్ని రాబట్టుకోగలం. కానీ చేపలు పట్టడాన్ని జీవనోపాధిగా కొనసాగిస్తూన్న తరుణంలో కూడా విద్య ఉపయోగకరంగా వుంటుందని కొందరి అభిప్రాయం దీన్నే వివరిస్తూ 11ఏళ్ళ మొగలివల్లి దుర్గమ్మ అనే అమ్మాయి ఇలా అంటూంది మా వలలను నష్టపరిచే మోటారు బోట్ల నెంబర్లు వ్రాసుకోవడానికై మాకు చదువు అత్యవసరము. వాళ్ళలానష్టపరిస్తే, వారి నెంబర్లు వ్రాసుకొని, ఆఓడ స్వంతవారు నుంచి నష్టపరిహారాన్ని రాబట్టుకోవచ్చు).

---

6. ఫిబ్రవరి 8వతేది 2001 సం.

# పరిశీలన

మత్స్యకారులలో చదువులేమిని గూర్చిన వాస్తవ పరిస్థితులను తెలుసుకోనే ప్రయత్నంలో, మత్స్యకారులే ప్రాముఖ్యంగా వున్న ఒక పంచాయితిని, వివరంగా పరిశీలన కోసం మేం ఎన్నుకొన్నాం. క్షేత్రపరిశీలకుడు ఖాదర్‌భాషా ఎన్నో కుటుంబాలు, తల్లిదండ్రులు, చదువుకొనే పిల్లలు, చదువు చాలించిన పిల్లలు, ఉపాధ్యాయులు, పంచాయతి సదస్యులు, విద్యాశాఖలోని [7]ఉద్యోగస్థులూ అందరితో కలిసి చర్చించినాడు. ఆ పరిశీలన యొక్క సారాంశం ఈ క్రింద ఇవ్వబడింది. వాడరేవు పంచాయతీ వెట్టపాలెం మండలం లేదా బ్లాకులోవుంది. ఇది సముద్రపు ఒడ్డునే వున్నది.ఇందులో రెండు గ్రామాలు చేరివున్నాయి ఒకటి వాడరేవు సముద్రపుటొడ్డునే వుంది. ఇక్కడ దాదాపు 750 కుటుంబాలు, ప్రముఖంగా వాడబల్జి, పల్లెకారు జాతులకు చెందిన మత్స్యకారుల కుటుంబాలు పక్కపక్కనే కట్టుకున్న పూరి గుడిసెలలో నివసిస్తారు. కొంచం దూరంలో రహదారి మీద రెండవ గ్రామం, వివిధ కులాలకు చెందిన 525 కుటుంబాలతో కూడిన, కీర్తివారిపాలెం. వీరిలో వ్యవసాయవృత్తిలోవున్నయాదవ [8]కుటుంబాలు ప్రాముఖ్యం వహిస్తారు. ఈ రెండు గ్రామాలలోనూ ఇంటింటికి వెళ్ళి పరిశీలన నిర్వహించడంవల్ల, చాలమట్టుకు ఇక్కడ సరాసరి 5.78 మనుషులతోవున్న చిన్న చిన్న విడికుటుంబాలున్నట్టు తెలుస్తోంది. ఈ గ్రామాలలో అక్షరాస్యత చాల తక్కువగా వుంది. స్త్రీలలో 26శాతం అక్షరాస్యులు 40 శాతం సంతకాలు చేయగలవారు, మిగతావారు నిరక్షరాస్యులుకాగా పురుషులలో 48 శాతం అక్షరాస్యులు, 16 శాతం సంతకాలు చేయగలవారు, మిగతావారు నిరక్షరాస్యులు. ఈ ప్రాంతంలో ప్రముఖంగా మత్స్యకారులే వున్నా, ఇక్కడ పంచాయతీ అధ్యక్షుడు మాత్రం యాదవ కులానికి చెందినవాడు. ఈ ప్రాంతంలోని మిగతా మత్స్యకారులు గ్రామాలలో వున్నట్టే ఇక్కడకూడా వాడ బల్జి, పల్లెకారు జాలర్లు పంచాయతి పద్ధతులలో ఏ మాత్రమూ చురుగ్గా పాల్గొనరు.

---

7. ఈ పరిశీలనలో, పాల్గొనిన వారి గమనికలు, కలిసిమాట్లాడడమూ, ప్రశ్నోత్తరాలు తరగతిగదుల పనితీరును గమనించడమూ, జరిగింది.
8. ఈ గ్రామం లోని మిగత కుటుంబాలు రెడ్లు, మాదిగలు, ఎరుకలు శెట్లు బ్రాహ్మణులు మరియు మునల్మానులు.

తగ్గిపోతున్న చేపలనిలువలు, చేపలవ్యాపారాన్ని అక్కడి ప్రజల ప్రధాన జీవనోపాధిగా నిలువలేకపోతూంది. ఎన్నో కుటుంబాలు కటిక దారిద్ర్యానికి దిగజారుతున్నాయి. దీని ఫలితంగా కుటుంబాలలో వృత్తివైవిధ్యం కనుపిస్తూంది. చేపలువట్టేవనిని వదిలి, వ్యవసాయకూలీలు గానో పట్టణాలలో కూలీలుగానో పనిచేయాడానికి కొద్దిమంది పురుషులు మాత్రమే ఆసక్తి చూపుతారు కనుక స్త్రీలు, పిల్లలు సంసారాలు గడువడానికై అధికంగా వ్యవసాయ కూలీలుగా వెళ్ళవలసివస్తూంది. ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులలోవున్నా, పిల్లల చదువుకోసమని ఏ ఒక్కకుటుంబమూ ఋణాలు తీసుకోలేదు. పిల్లలకు, దుస్తులు, పాఠ్యపుస్తకాలేకాక, రెండుపూటలూ భోజనాలు పెడుతున్న మిషనరి పాఠశాలతో చాలా మత్స్యకారుల కుటుంబాలు చొరవ తీసుకుంటున్నాయి.

## పాఠశాలలకు, విద్యాప్రమాణాల పద్ధతులకూ మార్గాలు

ఈ పంచాయతీ పరిధిలో, ఆ ప్రాంతంలోని పిల్లలు వెళ్ళడానికని 4 పాఠశాలలున్నాయి.

1. **వెనుక బడిన జాతులు మొగపిల్లల వసతిగృహం మరియు పాఠశాల:** రాష్ట్రప్రభుత్వం స్థాపించిన, వసతిగృహం తోకూడిన పాఠశాల, మత్స్యకారుల మొగపిల్లలకు మాత్రమే. ఈ వసతిగృహం 50 మంది పిల్లలకు వసతి కలిగి 5వ తరగతి వరకు విద్యాబోధన చేయగలిగినా, ఇక్కడి అనుకూలతలు చాలీ చాలనివిగా వున్నాయి. ఇక్కడ ఒక తరగతి గది మాత్రమే అదీ అద్దెగదివుంది. అందువల్ల అన్ని తరగతులూ ఆరు బయట, చెట్లక్రింద నిర్వహిస్తారు. పిల్లలు ఆరు బయటే భోజనాలు చేస్తారు.

2. **మిషన్ పాఠశాలన** అంతర్జాతీయ క్రైస్తవ మిషనరీల సహకారంతో స్థాపించబడి, నడుపబడతూన్న, ఈ పాఠశాలలో 1నుండి 10వ తరగతివరకూవుంది. ఇదీ వాడరేవు కు 2 కిలోమీటర్ల దూరంలో అడవి పల్లెలోవుంది. ఇది ముఖ్యంగా మత్స్యకారుల పిల్లల అవసరాలను తీరుస్తూ,

వారికి ఒక పూట భోజనం, పాఠ్యపుస్తకాలు, దుస్తులు సమకూరుస్తుంది. ఆ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలకు పోల్చి చూస్తే, ఇందులో వసతులూ ఎక్కువ, క్రమంగా పనిచేస్తుందికూడా. అందువల్ల ఇక్కడ నమోదు సంఖ్య, ప్రముఖంగా చిన్నతరగతులలో, బాగా ఎక్కువగా వుంటుంది. పాఠశాలలో ఎన్నోప్రోత్సాహిక కానుకలిచ్చినా, 4వ తరగతి తర్వాత ఎక్కువగా చదువు మానుకుంటారు. 1999నం. లో పాఠశాలలో నమోదైన 1110 విద్యార్థులలో ప్రాథమిక పాఠశాలలో అధికంగావున్నారు. 42మంది 3.78శాతం మాత్రమే ఉన్నత పాఠశాలలో వున్నారు. ఈ విధంగా అధిక సంఖ్యలో చదువు చాలించడానికి ఆంగ్ల భాషలో బోధించడం ఒక కారణంకావచ్చు. కుటుంబంలో విద్యాభ్యాసం చేసిన మొదటి సంతతిగా వారికి భారమైన ఇంటిపనులు, కుటుంబపు ఆర్థికపరమైన పనులు, ఇబ్బందువల్ల, చేయవలసిన పనులతో పాటు పాఠాలు చదువుకోవడం, వారికి కష్టసాధ్యమౌతుంది. వాడరేవులోని తలిదండ్రులు ఈ పాఠశాల వారికి వారి పిల్లలకూ, తగినంత ఆధారున్నిస్తుందని గ్రహించగలుగుతున్నారు. నిజానికి, వాడరేవులో ని తలిదండ్రులలో 44శాతం, ఈ పాఠశాలను స్థాపించి, నడుపుతున్న సంఘపు ఆధారంతోనే, తాము పిల్లల్ని బడికి పంపడానికి వీలవుతోందని చెబుతున్నారు. వాడరేవు మండల ప్రజా పరిషత్తు పాఠశాలనుండిఇక్కడ చిన్నతరగతులకు తరలి వస్తూన్న విధానం ఈ అభిప్రాయాన్ని బలపరుస్తూంది.

**3. కీర్తివారిపాలెం ఎం.పి.పి. పాఠశాల:** ప్రముఖంగా యాదవులున్న కీర్తివారి పాలెంలో ఈ ఎం.పి.పి. పాఠశాలవున్నది. ఇందులో 1 నుండి 5వతరగతి వరకు 125 మంది విద్యార్థులు నమోదైవున్నారు. అన్నితరగతులకూ ఒకేఒకగదితో, తరగతి గదిగా మారిన వసారాతో ఇక్కడి వసతులు ఏమాత్రమూ చాలీ చాలనివిగావున్నాయి. ముగ్గురు ఉపాధ్యాయులు ఈ పాఠశాలకు నియమింప బడినా విద్యార్థుల నమోదుసంఖ్య బాగా తగ్గుముఖంలోవుంది. చీరాలలో స్థాపింపబడిన కాన్వెంట్ మరియు ఆంగ్లపాఠశాలలు దీనికి కారణమని పంచాయతీ ప్రెసిడెంటు అభిప్రాయం. మత్స్యకారులు కాని మిగతావారు వారి పిల్లల్ని ఆ పాఠశాలలకు పంపుతున్నారని అతని అభిప్రాయం.

4. వాడరేవు ఎం.పి.పి. పాఠశాల: వాడరేవులోని శిథిలావస్థలోవున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఆ ప్రాంతంలోని బాలలకున్న విద్యావకాశాల విధానాన్ని తెలియపరుస్తుంది. పైకప్పు పూర్తిగా పడిపోయేవట్టుంటుంది. పాఠశాలకు త్రాగునీటీ వసతికానీ, దొడ్లుకానీ లేవు. పాఠశాల 3గదులతో చాలీ చాలనిదే కాక దాని వివరీతమైన పని తీరు పిల్లలు హాజరు కాకుండా నిరుత్సాహపరుస్తుంది. 2000సంవత్సరంలో 1 నుండి 5వ తరగతి వరకు 223 విద్యార్థులు నమోదైనారు. పాఠశాలకు నలుగురు ఉపాధ్యాయులు నిర్దేశింపబడినారు.

వాడరేవుకు అతిసమీపంలో వుండే మత్స్యకారుల పిల్లలు అధిక సంఖ్యలో ఈ పాఠశాలకు వెళ్ళడం వలన, మేము ఈ పాఠశాలను, దానిపని తీరును, విద్యార్థులు, వారి కుటుంబాలతో వున్న సంబంధ బాంధవ్యాలను విశదంగా పరిశీలన జరుపడానికి ఎంపుకొన్నాం.

## పాఠశాలపనితీరు

1940 తర్వాత కాలంనుండి ఈ పాఠశాల నడుపబడతూన్నా కూడా పాఠశాలలకోసం మత్స్యకారులకున్న ఆవశ్యకత సమంగా తీరలేదు. చిన్నతరగతులలో పిల్లలు చాలా అధిక సంఖ్యలలో వుండి నమోదు పద్ధతి ఒక గడ్డు సమస్యగావుంది. ఉదాహరణకు 2000సం.లో 223 విద్యార్థుల పైకి 143 (64 శాతం) మొదటి తరగతి లోనే వున్నారు. ఇటువంటి నమోదు సంఖ్యలు పాఠశాలల ఆవశ్యకత గురించి కొత్తగా వస్తూన్న గుర్తింపును తెలిపినా 3వ తరగతి తర్వాత చదువు చాలించే అధిక సంఖ్యాకుల గురించి కూడా సూచిస్తుంది. నమోదు సంఖ్యల ప్రకారం 2 వ తరగతిలో కేవలం 40, 3వ తరగతిలో 19, 4వ 5వతరగతులో 11,10 విద్యార్థులు మాత్రమే వున్నట్టు తెలుస్తుంది. ఇటుంటి నమోదు పద్ధతి వల్లనే ప్రదానోపాధ్యాయురాలు ఒకటవ తరగతికి ఇద్దరు ఉపాధ్యాయలను, మిగతా ఇద్దరు ఉపాధ్యాయులకు రెండేసి తరగతులు, ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇటు వంటి వేర్వేరు అంతస్థుల తరగతులవల్ల.వివిధ తరగతుల వైవిధ్య అవసరాలు తీర్చలేక, ఉపాధ్యాయులకు కష్టతర మౌతుంది.

దీనికితోడు ఉపాధ్యాయులు హెచ్చుగా గైరుహాజరవుతూంటారు ఆకారణంగా వేర్వేరు తరగతులను కలువవలసివస్తుంది. పరిశోధకుడు భాషా పాఠశాలను పరిశీలించిన కాలంలో ఎఅక్టోబర్ 1999 ఏప్రిల్ 2000ఏ ఇటువంటి చిందరవందర పరిస్థితిని గుర్తించినాడు. ఉపాధ్యాయులు విద్యార్థులనుచక్కగా చదవించలేక పోవడం అటుంచి, వాళ్ళను కనీసం చూచుకోలేకపోతున్నారు. ఈ విధంగ పనిచేయకపోవడం వల్లనే తల్లిదండ్రులు ఈ పాఠశాలల పనితీరు పైనున్న భ్రమలు తొలగించుకొని తమపిల్లలను వేర్వేరు పాఠశాలలో చేర్పించడం జరుగూతుంది. నిజానికి 1999సంవత్సరలో కేవలం ఇద్దరు మాత్రమే 5వ తరగతి ఉత్తీర్ణులై పొరుగుగ్రామంలో ఉన్నత పాఠశాలలో చేరారు.

హాజరు సంఖ్యకూడా అతిగా హెచ్చుతగ్గులు పొందుతూవుంటుంది సాధారణంగా 50నుండి 60శాతం హాజరయితే, చేపలు పట్టేకాలం లోనూ, పండుగల సమయం లోను, అతి తక్కువ సంఖ్యలో హాజరు అవుతారు. ఫిబ్రవరి నెలలో శంకరమణంలో వాడబల్లల పండుగల కాలం కాబట్టి, వారి పూర్వీకుల ప్రదేశమయిన తూర్పుగోదావరి ప్రాంతానికి తరలి వెళ్ళినప్పుడు, విద్యార్థులు ప్రత్యేకంగా చాలా తక్కువ సంఖ్యలో హాజరవుతారు కానీ పాఠశాల దీనిని గుర్తించకుండా తరగతులు నిర్వహిస్తూనే వుంటుంది విద్యార్థులు వీటికి హాజరు కాలేరు.

## ఉపాధ్యాయుల సమస్యలు

అందరు ఉపాధ్యాయులు, తాము ఎంతో ఇష్టపడే ఈ ఉద్యోగాలు ఎంచుకున్నామని చెప్పినా, వారు పనిచేయవలసిన పరిస్థితులను చూచి, వీడిపోయిన భ్రమలతో, ప్రస్తుతాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. చాలీ చాలని స్థలాలలో, తగిన బోధనా పరికరాలు, వసతులు లేక వివిధ తరగతులను కలిపి పాఠాలు చెప్పే పరిస్థితినే, ఉపాధ్యాయులందరూ, అతిపెద్ద సమస్యగా పరిగణిస్తున్నారు.ఈ మధ్య భోధనేతర పనులు బాధ్యతలు ఎక్కువకావడం కూడా వారు గుర్తింపచేసారు. పాఠశాలకు సంబంధించిన రోజా వారి దస్తావేజులేకాక, ప్రధానోపాధ్యాయులు ధాన్యపు అందుబాటు గురించిన విద్యాసమితి సమావేశాల విషయాల పత్రాలను కూడా

నిర్వహించవలసివస్తుంది. జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రాంతీయ కళాశాల విద్యార్థులకు గ్రామంలోని అభివృద్ధి పథకాల విషయంగా సహకారాన్ని అందించవలసి వున్నందున వారు తమ సమయాన్ని ఎక్కువ వాడుకుంటున్నారనీ తమ విద్యార్థులపై తాము శ్రద్ధ వహించలేక పోతున్నామని ప్రధానోపాధ్యాయరాలి ఆవేదన.

ఉపాధ్యాయులు దగ్గరున్న పట్టణాలలో నివసించడంవలన వాళ్ళకు వసతి, రాకపోకల సౌకర్యాల గురించిన సమస్యలేకపోయినా, ప్రాంతీయ విద్యాధికారులు, పంచాయితీలు, తలిదండ్రులునుండి సరైన సహకారం అందడం లేదని అభిప్రాయ పడుతున్నారు. పాఠశాల భవనాన్ని మరమ్మత్తు చేయించడానికి, పరిస్థితులు మెరుగు పరచడానికి ఎన్ని విన్నపాలు పంపినా వినిపించుకోలేదని శిథిలావస్థలోవున్న పాఠశాల భవనాన్ని ఋజువుగా చూపుతారు.

## ఉపాధ్యాయుల వైఖిరి

చాలామంది ఉపాధ్యాయులు, బోధనలో శిక్షణను పొందిన పట్ట భద్రులే. వారి పనిచేసే పరిస్థితుల గురించి వాళ్ళ బాధలు నిజమైనవే అయినా పనిచేయడానికి అనుకూలవాతావరణాన్ని వృద్ధి చేయడంలో వారి ప్రవర్తన ఏమాత్రమూ సహాయకారిగాలేదు. నిజానికి పాఠశాలకు సంబంధించిన సమస్యలను సమిష్టిగా కాని, ఒంటరిగా కానీ, విన్నవించలేక పోవడానికి కారణం, వాళ్ళలోని నిరాసక్తి, పరస్పర సహాయం తీసుకోలేకపోవడమే. ప్రధానోపాధ్యాయురాలు మధ్యవయస్కురాలు కాగా, మిగతా ఇద్దరు ఉపాధ్యాయులు యువకులు. ఇరవైఐదు ముప్పైఐదు మధ్యవయస్కులు. యువ ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయురాలి మీద గౌరవం లేదు. వారి మధ్య ద్వేషమున్నట్టు అనిపిస్తుంది. పాఠశాల పనిచేయుతీరు, అక్కడి పరిస్థితులు, పిల్లల చదువుపట్ల, వారు ఒకరినొకరు నిందించుకొంటారే తప్ప ఒంటరిగా గానీ,సమిష్టిగా గానీ వాటి బాధ్యతను తీసుకోరు. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయుడు అంటాడు "విద్యాసమితిని ఏర్పాటు చేసి, నిర్వహించడం ప్రధానోపాధ్యాయురాలి బాధ్యత మేమెందుకు చేయాలి. అది

మా పనికాదు. విద్యాసమితి ఇంతవరకు కలవలేదు. పాఠశాలకు ఏమాత్రమూ అభివృద్ధిలో తోడ్పడలేదు. పాఠశాల భవనం మరమ్మత్తు చేయలేదు. మండల విద్యాశాఖాధికారి చెట్లక్రింద తరగతులు నిర్వహించమని చెప్పినాకూడా ప్రధానోపాధ్యాయురాలు గదులలోనే తరగతులను నిర్వహిస్తూంది పెంకుల కప్పుకున్న తీర్ల చెదపురుగులు తినేయడం వలన, అవి విరిగి, ఏక్షణానైనా కప్పు పడిపోయేటట్టుంది."

పాఠశాల పనితీరు, భాగోగుల గురించి ఈ ఉపాధ్యాయుని నిరాసక్తి సత్యం అన్నది తలిదండ్రులు మిగతా ఉపాధ్యాయులు ఇతనిని ఎప్పుడోకానీ పాఠాలు చెప్పని ఒక శ్రద్ధలేని బద్ధకపు ఉపాధ్యాయుడుగా గుర్తిండం, ఇంకా బలపరుస్తుంది. మేము పాఠశాలను [9]సందర్శించినప్పుడు ఇతడు వ్రాత బల్లమీద నిద్రపోతున్నాడు. విద్యార్థులను కలుసుకుని మాట్లాడినప్పుడు, వాళ్ళు ఆయన తఱచుగా కొడతారు కాబట్టి అయనంటే భయం అని అన్నారు. అయినా, అతనిని ప్రధానోపాధ్యాయరాలెప్పుడు మందలించలేదు. అతని పట్టులేని పనితీరు గురించి పైఅధికారులకు నివేదించలేదు. అక్కడ మరో యువ ఉపాధ్యాయడు చాలా ఉత్సాహంతో పిల్లలకు పాఠాలు చెప్పాలని వున్నా, అతడు పూర్తిగా ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందలేదు. కాబట్టి అతనికి సాధారణంగా ప్రాముఖ్యం ఇవ్వబడడంలేదు. అక్కడి పనిచేయువరినరాల ఒత్తిడిగురించి చెబుతూ తనకు ఆసక్తికరమైన నవీన బోధనాపద్ధతులను ఉపయోగించడంలో తాను పూర్తిగా న్యాయం చెయ్యలేక పోతున్నానన్నాడు.

విద్యార్థులు అధిక సంఖ్యలో పైతరగతులకు ఉత్తీర్ణులుకాక పోవడం, అధిక సంఖ్యలో తరగతులకు హాజరు కాకపోవడమే, బోధన కష్టతరమవడానికి కారణమని ఉపాధ్యాయలంటున్నారు. తలిదండ్రులతోపాటు పిల్లలు వలసపోవడుతో వారి హాజరుక్రమం చాలా హెచ్చుతగ్గులతో ఉంటుంది వారి విద్యాభ్యాసం కూడా హెచ్చుతగ్గుల తోనే వుంటుంది. ఇది విద్యార్థులు తరగతిలో వెనుకబడడానికి,

9. ఫిబ్రవరి 5వ తారీఖు 2001వ సంవత్సరం

పాఠశాలలో ఆసక్తిని కోల్పోవడానికి దారి తీస్తుంది. విద్యాభ్యాసం చాలాతక్కువ ప్రమాణంలో వున్నందువల్ల, పిల్లలను అదే తరగతిలోవుంచేయడంవలన తరగతులు అతిరద్దీగా తయారవుతున్నాయి.

## పాఠశాలసంఘము సంబంధ బాంధవ్యాలు

నియమం ప్రకారం అన్ని పాఠశాలలూ, తలిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలు క్రమంగా [10]నిర్వహించాలి. డి.పి.ఇ.పి. కార్యక్రమము ప్రవేశ పెట్టినప్పటినుంచి అన్నిపాఠశాలలూ విద్యాసమితులు నిర్వహించాలి. అందులో పంచాయతీ అధ్యక్షుడు. ప్రధానోపాధ్యాయులు, ఆ ప్రాంతంలోని ఒక స్వచ్ఛందసేవకుడు, కొంత మంది తలిదండ్రులు సదస్యులు. తలిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు, విద్యాసమితి సమావేశాలు రెండూ చాలా అరుదుగా నిర్వహింప బడుతాయి. చాలామంది తలిదండ్రులకు వీటి ఉనికి కూడా తెలియదు. సర్పంచుకాని, పంచాయితి అధ్యక్షుడు కాని ఎప్పుడయినా పాఠశాలను సందర్శించినాకూడా, విద్యాసమితి ఈ పాఠశాలలో ఏ మాత్రం పనిచేయడం లేదు. ఒక ఉపాధ్యాయుడు చెప్పినట్టుగా విద్యాసమితి స్వచ్ఛంద సేవకురాలు సర్పంచుకుమార్తె, ఆమెకు పాఠశాలలో ఏ మాత్రమూ ఆసక్తిలేదు. విద్యాసమితి మరియు పంచాయతీ, పాఠశాలను అభివృద్ధిపరచడానికి ఏ మాత్రమూ సహాయకారులుగా లేవని ప్రధానోపాధ్యాయురాలు ఫిర్యాదు చేసింది.

ఉపాధ్యాయులెవ్వరూ మత్స్యకారులు కానందున వారికీ విద్యార్థులకూ మధ్య సామాజిక దూరం నెలకొని వుంది. అధికభాగం విద్యార్థులు ఇంటిపనులు, ఆర్థికపరమైన పనులతో సతమతమవుతున్నారని కొంతమంది ఉపాధ్యాయులు ఒప్పుకున్నా, మత్స్యకారుల జీవన ప్రమాణాల గురించి గానీ వారి సమాజిక, నాగరిక పరిస్థితుల గురించి గానీ, వారికి తెలియదు. విద్యార్థులను తమనుంచి

10. గ్రామ విద్యాసమితి (Village Education Committee) స్థానంలో విద్యాసమితి DPEP సౌజన్యంతో రూపొందింపబడింది. ఇది (VS) రాష్ట్రప్రభుత్వం ప్రకాశపెట్టిన కార్యక్రమమే అయినా VEC దృక్పథంతో ఇది పోలివుంది (సంఘపు సదస్యులు పాఠశాల నిర్వహణలో పాలు పంచుకోవడం)

దూరం వుంచడం వల్ల, పిల్లల గురించి ఉపాధ్యాయులకు అనుకంపనము కానీ బాధ్యత కానీ లేదు. నిజానికి ఉపాధ్యాయులు తమ ఇంటికి వచ్చి చూచినట్టు 28 శాతం పిల్లలు మాత్రమే చెప్పారు. ఇది కూడా జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి ఇంటింటికి వెళ్ళి చూడవలసి వచ్చినందువల్లనే.

పిల్లలను చేరదీసి, వాళ్ళను కొత్తగా నమోదు చేసుకోవడంకానీ, చదువు చాలించిన వాళ్ళను మళ్ళీ నమోదు చేయడంగానీ ఏ ఉపాధ్యాయుడు కూడా చేయకపోవడం, వాళ్ళ నిరాసక్తిని స్పష్టంచేస్తుంది. పాఠశాలలోని స్థలాభావము ఎటువంటి పరిస్థితికి దారితీసిందంటె, 6 సంవత్సరాల పైనున్న పిల్లలను చాలామందిని పాఠశాలలో చేర్చుకోవడం లేదు. నిజంచెప్పాలంటె, అన్నిటికంటె హృదయవిదారకమైన సంఘటన ఏమిటంటే, మేము క్షేత్ర పరిశీలనకై వెళ్ళినప్పుడు, వాడరేవులోని చాలామంది పిల్లలు, వారిని పాఠశాలలో కొత్తగాను, మళ్ళీనూ నమోదు చేయించగలమేమోనని మావెంట వెంటనే వచ్చారు.

## సంఘముపాఠశాల : సంబంధ బాంధవ్యాలు

వాస్తవానికి ప్రభుత్వ పాఠశాల గ్రామానికి దగ్గరలోనేవున్న, చాలామంది తలిదండ్రులు తమ పిల్లలవిద్యాభ్యాసానికి సంబంధించిన సమస్యలను చేబట్టడానికి బిడియంగానూ విముఖంగానూ వున్నారు. వాడబల్లికి చెందిన చాలామంది వలసవచ్చిన మత్స్యకార్మికులు తమను తాము కేవలం ఆప్రాంతంలోని తాత్కాలిక నివాసులుగానే పరిగణించు కోవడం కూడాదీనికి ఒక ప్రధానమైన కారణం. ఒక తండ్రి ఇలా అన్నాడు, మేము ఈ ప్రాంతానికి సందర్శకులు మాత్రమే. ఇటువంటి వ్యవహారాలలో మా జోక్యం వుండదు. దీనికి తోడు వీరిలో చాలామంది, తలిదండ్రులు ఉపాధ్యాయుల సంఘ సమావేశాలకు హాజరుకారు ఎంతో మందికి అటువంటి సంఘాలు వున్నాయనికొనీ, అవి నిర్వర్తించవలసిన పనులుకానీ తెలియదు. తలిదండ్రులలో 42 శాతం మాత్రమే పాఠశాలకు వెళ్ళి చూచారు. వీరిలో ఎక్కువ మంది సమావేశాలకుహాజరవటానికనికానీ, వారిపిల్లల చదువుగూర్చి వాకబు చెయ్యడానికి కానీ రాలేదు..కానీ...బియ్యం పంపకం ముందు,కాగితం

మీద సంతకం పెట్టడానికి వచ్చారు. తండ్రులలో 20 శాతం, తల్లులలో 17 శాతం మాత్రమే తలిదండ్రుల ఉపాధ్యాయ సంఘాల సమావేశాలకు హాజరు అయ్యారు. తలిదండ్రులు పాఠశాలకు వచ్చి పిల్లల విషయమై తెలుసుకోక పోవడాన్ని వారికి వారి పిల్లల చదువు విషయంలో ఆసక్తి లేనట్టేనని ఉపాధ్యాయులు నిర్ధరిస్తున్నారు.

పాఠశాల నిర్వహణలోని అకేంద్రీకృత నిర్మాణాలలో పాల్గొనడానికి తలిదండ్రులను అసంఘపుసదస్యులను అడ్డుకుంటున్న ఇటువంటి సమస్యలు పరిగణింపబడటంలేదు. సమాజంలోని సదస్యులు వారితోపాటు, తలిదండ్రులు పాఠశాల నిర్వహణ కార్యక్రమాలలో ముఖ్యమైన పాత్రలు వహించడానికి అవసరమైన నిర్మాణాత్మక పనులను చేపట్టి, చట్టాలనూ ఏర్పరచడానికి ఇటీవలి [11]కార్యక్రమాలు ఎ.పి.పి.ఇ.పి. తో సహా ప్రయత్నాలు చేస్తూండడంవలన, ఇది చాలా ప్రాముఖ్యాన్ని వహిస్తుంది. కానీ సమాంజంలో గుర్తింపులేని, ఆర్థికంగానూ రాజకీయంగానూ ఏమాత్రమూ పలుకుబడిలేనట్టి వెనుకబడిన కుటుంబాలు, సంఘాలు, శిక్షణ సూచనాత్మకమైన కార్యక్రమాలనవలంబించనిదే, పాఠశాలలోని ఉపాధ్యాయులు తమకు జవాబ్దారీగా వుండాలనికానీ, కనీసం పాఠశాలలు సరియైన పద్ధతిలో పని చేయాలనికానీ గట్టిగా చెప్పి చేయించుకోలేనీ పరిస్థితిలో వున్నారు. ఉదాహరణకు, తమ పిల్లల పేర్లు దస్తాపేజాలనుంచి తొలగించడంకానీ, ఎక్కువకాలం రాకుండా మళ్ళి పాఠశాలకు హాజరైనప్పుడు పాఠశాలకు రానీకపోవడం కానీ, వాళ్ళు ఎవరికీ నివేదించని సమస్యలుగావుండిపోయాయి. అకేంద్రీకృతమైన నిర్వహణ లేదా సమాజభాగస్వామ్యంలో నిర్వహణను ప్రాథమిక విద్యా వ్యవస్థలో పాఠశాలల పనితీరును చక్కదిద్దడానికి ఎంతో దోహదం చేస్తుందని, మేము సందర్శించిన ఆరు గ్రామాలు, అందులోని తలిదండ్రులు ఉపాధ్యాయులు విద్యాసమితి సదస్యుల మధ్యనున్న చక్కటి సంధానాన్ని తెలియచెప్తుంది. ఇక్కడ తలిదండ్రులు పిల్లలు పాఠశాలపట్ల ఎంతో సంతృప్తితోవున్నారు.

11. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం, పాఠశాలల విద్యావ్యవస్థ (సంఘపు భాగ స్వామ్యము) ను భాగస్వామ్య నిర్వహణ కొఱకు, సమాజపు సదస్యుల హెచ్చించిన పాత్రపోషణ, సహకారాన్ని సూచిస్తూ రూపొందించింది.

# ఉపాధ్యాయులు విద్యార్థుల సంబంధ బాంధవ్యాలు

ఉపాధ్యాయులందరూ, ఒకరు తప్ప, ఉన్నత కులాలకు, మధ్యతరగతికి చెందినవారు. పాఠశాల మత్స్యకారుల గూడెం దగ్గరలోనే వుండినా, ఉపాధ్యాయులెవరూ మత్స్యకారులజాతికి చెందినవారుకాదు. విద్యార్థులతో చాలా భిన్నంగావున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులతోవున్న ఉపాధ్యాయులు, విద్యార్థుల, వారి తలిదండ్రుల జీవన పరిస్థితులనుండి చాలాదూరంగావుండిపోయారు. చాలమంది పిల్లలు పగలు పాఠశాలకు హాజరవుతూ, పాఠశాలతర్వాత చేపలు పట్టే పనుల్లో సహాయం చేస్తుంటారు. బాలలమీద దీనివల్ల కలుగుతున్న బరువు బాధ్యతలను కేవలం కొంతమంది ఉపాధ్యాయులు మాత్రమే అర్థం చేసుకున్నట్టు అనిపిస్తుంది. పిల్లలు అధికంగా పాఠశాల తర్వాతవేళలో పనిచేడంవలన, వాళ్ళు ఆవేళల్లో చదువుకోవడంగానీ, ఇంటికని ఇచ్చిన పాఠాలను వ్రాసుకోవడంగానీ చేయలేక పోతున్నారు. ఈ కారణంగా పాఠశాలలో శిక్షననుభవిస్తున్నారు. విద్యార్థుల జీవనవిధానాలపట్ల వారి ఆవశ్యకతల పట్ల ఉపాధ్యాయులు ఉదాసీనంగా ఉండడమేకాక, చాలమంది బాలలు, వారి కుటుంబాలలో చదువునేర్చుకొనే మొదటి తరంవారన్న సత్యానికి స్పందించలేక పోతున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు గైరుహాజరవడానికి తల్లిదండ్రుల నిరాసక్తి, విద్యార్థుల నిర్లక్ష్యము, చదువుమీద శ్రద్ధ చూపకపోవడమే కారణమని నిర్ధరిస్తారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఎడ అధికారికంగా క్రూరంగాప్రవర్తిస్తున్నారే తప్ప వారితో సఖ్యంగానూ వారికి సహాయకారులు గానూ వ్యవహరించడంలేదు. ఈ కారణంగానే చాలమంది విద్యార్థులు ఉపాధ్యాయులకు స్నేహశీలత లేకపోవుట, పరుషంగా వ్యవహరించడం వల్లనే తాము పాఠశాలకు వెళ్ళడానికి భయపడుతున్నామని చెప్పడం సత్యాన్ని చెప్పడమేనని తెలుస్తోంది.

## తరగతుల వ్యవహారాలు

తరగతి గదుల గోడలకు, పటలూ, చిత్రాలు అతికించివున్నా, మొత్తంమీద బోధనావద్ధతులు మాత్రం మాటలు, ముద్దముక్కల మీదే ఆధారపడివుంది ఒకుఉపాధ్యాయుడు తప్ప మిగతా అందరూ అనుసరిస్తున్న బోధనావద్ధతులు. ఈ పరిశోధకుడు ఈక్రింది విధంగా వుండడం గమనించినాడు.

## నేర్పు, నేర్చుకొను పద్ధతులు

అందరు ఉపాధ్యాయులు డి.పి.ఇ.పి. ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమలలో పాల్గొన్నవారే అయినా, నవీన బోధనావద్ధతులు అనుసరిస్తునట్టు దాఖలాలు లేవు. కొత్తగావచ్చిన, మిగతావారికంటే చిన్నవయస్సులోవున్న ఒక్కఉపాధ్యాయుడు మాత్రం పిల్లలను చర్చలలోనికి దింపుతూ, ఆలోచనాపూర్వకంగానే పాఠాలను, తమాషాగానూ సంతోషదాయకంగానూ చేస్తూ, బాలల క్రైవత్యేకంగా నిర్దేశింపబడిన నవీన పద్ధతులను ప్రయోగించడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. మిగతా ఉపాధ్యాయులు ఈ కొత్త పద్ధతులమీద అసక్తి చూపలేదు. మొదటదిగా, వాళ్ళు ఈ నవీన బోధనావద్ధతులు ఆటువంటి పిల్లలకు బోధించడానికి అనువైనవి కావనీ, రెండవదిగా ఈ కొత్త బోధనావద్ధతులకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం సమకూర్చుడం లేదని కారణాలుగా సూచిస్తున్నారు. ఫలితంగా, చాలా తరగతులు ఉపాధ్యాయుని ఆధిక్యంలోనే నిర్వహింపబడుతున్నాయి భాషకు సంబంధించిన పాఠాలను మరి మరి వల్లించమనడం, లెక్కలను పలకమీద వ్రాయడంవంటి పురాతన పద్ధతులను ఉపయోగిస్తున్నారు.

మత్స్యకారుల వ్యావహారిక భాష, ప్రధాన భాషా ప్రవాహానికి దూరంగా, ప్రామాణికమైన తెలుగు భాషకంటె వేరుగా ఉన్నా, వారి భాషను బోధనలో ఎక్కడా ఉపయోగిస్తున్నట్టు అనిపించడానికి దాఖలాలు లేవు. బాలలు ఈ తెలుగు గ్రహించడం తమకొక సమస్యగా ఫిర్యాదు చేయకపోయినా, చాలమంది ఉపాధ్యాయులు, విద్యార్థులు తరగతులలో చాలా తక్కువ స్థాయిలో గ్రహించడానికి

దీనిని కారణంగా చూపుతున్నారు. అయినా, మత్స్యకారుల వ్యావహారిక భాషలోని పదాల నువయోగించి,విశదీకరించే ప్రయత్నం వారు చేయనేలేదు.

## కట్టుబాటులో నుంచు రీతులు

శారీర్థకమైన శిక్ష: క్రమశిక్షణను పాటించడానికై ఉపాధ్యాయులు, శారీరకమైన శిక్షను విధించే అలవాటును అవలంబిస్తున్నారు. తరగతిగదులలో మాట్లాడకుండా వుండటానికోసం పిల్లలను కొట్టినట్లుగా ఉపాధ్యాయులలో ఒకరు ఒప్పుకొన్నారు. మేము కొడితేనే వాళ్ళు నిశ్శబ్దంగా వుంటారు. కొట్టకుండా క్రమశిక్షణ నిర్వహించడం చాలా దుర్లభం. వాళ్ళతో నెమ్మదిగా మాట్లాడితే వాళ్ళు వినిపించుకోరు. ప్రధానోపాధ్యాయురాలు కూడ బాలలను కొట్టినట్టు ఒప్పుకొన్నారు. వాళ్ళను క్రమశిక్షణలో పెట్టడానికదొకటే మార్గము. అని ఆమె అన్నారు. ఒక విద్యార్థి ప్రకారం, ప్రధానోపాధ్యాయురాలు ఎంత తీవ్రంగా కొడతారంటే ఆమెకు ప్రతిరోజూ ఒక కొత్త బెత్తము కావలసి వస్తుంది. ప్రధానోపాధ్యాయురాలు ఇటువంటి తీవ్రమైన శిక్షను విధించడాన్ని నమ్మతించింది అయినా, దీనిని తప్పనిసరిమైనదిగా వ్యాఖ్యనిస్తూ 'ఒక మనిషి, వివిధ విద్యా ప్రమాణాలలో వున్న 40 మంది విద్యార్థులను ఒకే తరగతి గదిలో చూసుకుంటున్నప్పుడు అటువటం ఏమాత్రం నహకరించదు బెత్తం చూస్తేనే వాళ్ళుమాట వింటారు'. అన్నారు

ఉపాధ్యాయులు తాము బయటకు వెళ్ళినప్పుడు తరగతిని గమనించివుండడానికి ఒక తరగతి నాయకుడిని నియమిస్తారు. సాధారణంగా ఉత్తమ విద్యార్థిని తరగతికి పెద్దగా చేస్తారు. చదువులోనూ ఆటపాటలలో నూ కూడా నేర్పుకల విద్యార్థిని ఉత్తమ విద్యార్థిగా గుర్తిస్తారు.

## పాఠశాలను గురించి బాలల నిర్ణీతమైన అభిప్రాయాలు

పాఠశాలలో ప్రతిరోజూ బాలలను ఉత్సాహపరచే ఆసక్తికరమైన, పరస్పరము కలిసి పాల్గొని నిర్వహించే కార్యక్రమాలుండవు. వారికి బాగా నచ్చిన రోజు

పాఠశాలలో పతాన్నెగురవేసి, తీపి బండారాలు గ్రామపెద్దలనుండి అందుకున్న రోజు. వారు వివరిస్తున్నది-స్వాతంత్ర దినోత్సవం రిపబ్లిక్ దినోత్సవాలలో పతాకాన్నెగురవేసి, పిల్లలకు తీపిపదార్థాలు పంచిపెట్టే ఉత్సవాలు. 68మంది బాలలను కలిసి మాట్లాడితే, చాలా కొద్దిమంది మాత్రమే తరగతులు సంతోషదాయకంగా ఉన్నాయనీ, అక్కడవాళ్ళు కొంత నేర్చుకొన్నామనీ అన్నారు. చాలామంది బాలలు తమకు రంగురంగు బొమ్మల పటాలతోను, తమను తిట్టకుండా, కొట్టకుండావుండే ఉపాధ్యాయులతోనూ, పరిశుభ్రంగా వుండే పాఠశాల కావాలని కోరుకొంటున్నారు. అతి చులుకుగా వివరించి చెప్పగలిగిన, ఎనిమిదేళ్ళ యలమంద తన అభిప్రాయం ప్రకారము పాఠశాలను గురించిన సమస్యలనిలా చెప్పాడు, "నాకు బడికి పోవాలని ఇష్టం, అయితే నాకు ఉపాధ్యాయురాలంటె భయం, 50 పైన అంకెలు వ్రాయకపోతే ఆమెనన్ను కొడుతుంది. నాకు50 వరకు అంకెలు వచ్చు. అలాంటప్పుడు 100 వరకు అంకెలు వ్రాయగలనని ఆవిడ ఎలా అనుకుంటారు. ఆమె కొట్టడం మానేస్తే నేను బడికి వెళ్తాను. తరగతిలో మిగతావారి కంటె నేను ఎక్కువ తెలివైనవాడిని". పిల్లలకు పాఠశాల ఒక చేదు అనుభవం కావడం వల్లనే చాలమట్టుకు వారు 3వ తరగతి తర్వాత చదువు చాలించుకొంటు న్నారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను పాఠశాలలకు వెళ్ళమని బలవంత పెట్టడానికి అయిష్టత చూపుతున్నారు.

## పాఠశాలపై తల్లిదండ్రుల నిర్దిష్ట అభిప్రాయం

పాఠశాల పనితీరుపైకానీ తమ పిల్లలు చదువు నేర్చుకోవడం గురించికానీ చాలామంది తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేకపోయినా, పాఠశాల పద్ధతుల విషయంలోకానీ, పిల్లల హాజరు విషయంలోకానీ పిల్లలను వాళ్ళు చూచుకొనే విషయంలోకానీ, వాళ్ళు చాలా ఆక్షేపణలు చేసారు. ముఖ్యంగా, తమపిల్లలు కొంతకాలం పాఠశాలకు రాకపోతే హాజరు పట్టీనుండి వాళ్ళ పేర్లను తొలిగించే అలవాటును వాళ్ళు ఎక్కువగా ఆక్షేపించారు. తల్లిదండ్రులు ఈ పద్ధతిని, తమకు తమ పిల్లలకూ నెల నెలా, 3 కేజీల బియ్యం ఉచితంగా పొందే హక్కును పొందకుండా చేయడానికి ఒక మార్గమని అన్నారు. ఒకతల్లి

చెప్పినట్టుగా, 'ప్రతినెల మూడు కేజిల బియ్యం పొందడం అంటే మాకు ఎంతో ఉపయోగకరంగావుంటుంది. అయినా మా పిల్లలు క్రమంగా బడికి వెళ్ళకపోతే టీచర్లు వాళ్ళపేర్లు పట్టీలనుండి కొట్టేస్తున్నారు మరి మాకు బియ్యం అందదు'. ఈ విధంగా పేర్లను తొలిగించే అలవాటును, తరగతులలో రద్దీ తగ్గించడానికి, క్రమంగా హాజరు కావడాన్ని ప్రోత్సహించడానికి, ఒక సాధనంగా ఉపాధ్యాయులు సమర్థించుకొంటున్నారు. తల్లిదండ్రులకు ఈ ధాన్యపు పంపకం కార్యక్రమం తమ పిల్లలను క్రమంగా పాఠశాలకు పంపడానికి మంచి ప్రోత్సాహకరమైన పద్ధతిగా పరిగణించే చాలామందికీ, ఇది, తమమీద, పిల్లలమీద, చాలా కఠినమైన, శిక్షాత్మకమైన ప్రమాణంగా అభిప్రాయపడుతున్నారు. తల్లిదండ్రులు వారి పనుల్లో నిమగ్నమై వుండటం సహజంగా వారిలో వున్న భయభ్రాంతులు, వారి సంకోచ స్వభావము, వారిని, పాఠశాలగురించి, దానికి సంబంధించిన సమస్యలను గురించి పాలుపంచుకోకుండా అడ్డుకుంటున్నాయి. వారి భాగస్వామ్యతను పెంపొందించడంలోను వారిపట్ల సానుభూతి తో వ్యవహరించడంలోనూ ఉపాధ్యాయులు కనబరుస్తున్న లోపం, తల్లిదండ్రులకూ ఉపాధ్యాయులకూ మధ్య ఉన్న దూరాన్ని బలపరుస్తోంది.

## చదువు చాలించిన బాలలు

వాడరేవు మత్స్యకారుల నివాసాలను సందర్శించినవారికి చదువు చాలించిన బాలలు అధికసంఖ్యలో కనిపిస్తారు. అయినా, అధికారికంగా ఇచ్చిన సమాచారము దీనిని ఒప్పుకోదు. మండల విద్యా కార్యాలయము ప్రకారము, 2001సం. లో 6 సంవత్సరములనుండి 14 సంవత్సరాలమధ్య వయసుకల 12 మంది బాలలు [12]మాత్రమే వాడరేవులో పాఠశాలకు వెళ్ళడంలేదని, తెలుస్తుంది. అయితే ఇంటింటికీ వెళ్ళి [13]చూచినపుడు దాదాపు 20 శాతం అంటే 459 మంది పిల్లలు, 6నుండి 14 సంవత్సరాల మధ్యవయస్సున్నవారు చదువు

12.వాడరేవులో మండల విద్యాకార్యాలయము చీరాల నుండి విషయం స్వీకరించబడినది ఫెబ్రవరి 2001

13.విపరంగా ప్రతి ఇంటికి వెళ్ళి గ్రామంలో చూడడానికి వీలుకాలేదు, విషయసేకరణను, అక్కడక్కడా నమూనాలుగా తీసుకున్న కుటుంబాలను కలుసుకుని, గ్రామపు పెద్దలను కలుసుకొని, తయారు చేయడమైనది.

చాలించుకొన్నట్టు ఈ పరిశీలనలో తెలిసింది. అధిక సంఖ్యలో బాలలు చదువు మానేయ్యడానికి చాలా కారణాలు లెక్కలోనికివస్తాయి. పిల్లలనూ తల్లిదండ్రులనూ [14]కలిసి వివరంగా మాట్లాడడంవలన వారు చదువు చాలించడానికి ఈ క్రింద కారణాలు గుర్తింపబడినాయి.

## ఇంతవరకూ పాఠశాలలో చేరని బాలలు

అభిప్రాయ సేకరణచేసిన బాలలో 13శాతం పాఠశాలలో నమోదు కాలేదు. తమ పిల్లలను పాఠశాలకు పంపకపోవడానికి తల్లిదండ్రులు చెబుతున్న ప్రముఖ కారణం కుటుంబం అనుభవిస్తున్న ఆర్థిక ఇబ్బందులే. ఈ కుటుంబాలు కొత్తగా ఈ ప్రాంతాలకు వలసివచ్చి, వృత్తిపరంగాకానీ, కుటుంబవిషయాలలోకానీ ఇంకా స్థిరపడనివి. లేదా చే.ల వ్యాపారపు తగ్గుదలవల్ల అధికంగా దెబ్బతిన్న కుటుంబాలు. అదీకాక స్థలాభావము వల్ల, స్థానికంగావున్న పాఠశాల తమ పిల్లల్ని నమోదు చేసుకోలేదని చాలాకుటుంబాలు వ్యక్తంచేసాయి. కాలినడకన చేరుకోలేనంత దూరంలో వున్న ప్రభుత్వేతర సంఘాల పాఠశాలలకు పంపడానికి పిల్లలు మరీ చిన్నవయసువారు.

## చదువు చాలించిన, లేదా పాఠశాలనుండి తొలగింపబడిన బాలలు

బాగా ఎక్కువ భాగం బాలలు అంటే, 46శాతం వాళ్ళు చదువు చాలించడానికి పాఠశాల సంబంధమైన విషయలే కారణం అంటున్నారు. వీరిలో 85 శాతం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళినవారు కాగా 7.6 శాతం ప్రభుత్వేతర లేదా ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలకు వెళ్ళినవారు. ఒకరు లేదా ఎక్కువ మంది ఉపాధ్యాయుల ఎడల భయం, పాఠశాలలో ఏ మాత్రమూ సంతోషంగా

14. ఈ పరిశీలనలో, చదువుచాలించిన పిల్లలను గుర్తించడం, వారినీ వారి తల్లిదండ్రులనూ కలిసి మాట్లాడడం జరిగింది. వాడరేవులో దాదాపు 20 శాతం బాలలు 6నుండి 14 సంవత్సరాల వయస్సువారు చదువుకోవడంలేదు. వీరిలో 14 శాతం లేదా 68మంది బాలలను ఎంపికచేసి వివరంగా చర్చించి అభిప్రాయాలు సేకరించడమైనది.

లేకపోవడమే పిల్లలు చెబుతున్న పాఠశాలకు సంబంధించిన సమస్యలు. చదువు చాలించిన వారిలో 8 శాతం వారు పాఠశాలకు పోవడం మానివెయ్యడానికి ఉపాధ్యాయుల అనాదరణ కారణమని అంటున్నారు.

చాలామంది తల్లిదండ్రులు హాజరుపట్టినుండి పిల్లల పేర్లు తొలగించడమే వాళ్ళు చదువు మానేసేటట్టు చేస్తోందని చెప్పగా ఒకతల్లి విద్యార్థులను పాఠశాల శిక్షించే విధానాలను సూచిస్తూ ఆశిక్షలే పిల్లల్ని పాఠశాలకు దూరంగా చేస్తున్నాయని చెబుతూంది.

ప్రభుత్వపు పనిమీదవచ్చిన ఉపాధ్యాయులుగా మమ్మల్ని అపార్థము చేసుకొంటూ, నలుగురు పిల్లలున్న 30 సంవత్సరాల వయస్సుకల, ఈ తల్లి మమ్మల్ని దండించింది. మా పిల్లల్ని కొట్టి భయభ్రాంతుల్ని చేస్తున్న ఉపాధ్యాయులు మీరేకాబోలు. జీతాలు తీసుకుంటారు కానీ పిల్లల సమస్యలు ఏమాత్రం అర్థం చేసుకోకుండా, కొద్దిరోజులు రాకపోయినా వాళ్ళను శిక్షిస్తున్నారు. ఆమెతో ఇంకా చర్చించిన తర్వాత, ఆమె కుమారుడు 14 సంవత్సరాల అబ్బాయి, పాఠశాలలో ప్రతిరోజూ కొట్టడంవల్ల చదువు మానేసిన వాడని తెలిసింది. అతడు పాఠశాలకు వెళ్ళడానికి నిరాకరిస్తూ, నేను చావడానికైనాసిద్ధమె కానీ, బడికి మాత్రం పంపొద్దు, అన్నాడట. అ తర్వాత అతడు పూర్తిగా చదువు చాలించగా అతని తండ్రి ఆ అబ్బాయిని ఒక చేపలు పట్టే ఓడలో పనినేర్చుకోవడానికై కుదిర్చినాడు. ఈ తల్లివలనే చాలమందితల్లిదండ్రులు పిల్లల పేర్లు పట్టినుంచి తొలిగించడం ఎంతటి శిక్షగా పరిణమిస్తుందో వివరించారు. ఇటువంటి పద్ధతి వల్ల కుటుంబపు లేదా సంసారపు ఆర్థికపరిధిలో పిల్లల భాగస్వామ్యానికి గుర్తింపు లేకుండా పోవడమేకాక, పిల్లలవంతుగా వచ్చే నెలకు 3 కేజిల బియ్యం రాకపోవడంతో, మత్స్యకారుల తగ్గ ముఖంలోనున్న ఆర్థికవ్యవస్థను రెండింతలు శిక్షించినట్టుగా అవుతుంది.

## వెనుకకు తీసుకోబడిన బాలలు

కుటుంబపు రాబడిని హెచ్చించటానికి గానీ లేక ఇంటపనులు బాధ్యతలు చూచుకోడానికిగానీ, పిల్లల్న పాఠశాలనుండి వెనక్కు తీసుకొంటారు. 41 శాతం

పిల్లలు తల్లిదండ్రుల చే వెనక్కు పిలువబడినవారే. వారిలోబాలుర కంటె బాలికలను చిన్నవయసు లోనే వెనక్కు తీసుకొంటారు. దీనికి తలిదండ్రులే కారణం. వారికి పిల్లల చదువును భరించడం చేతకాక పోవడమే. అంటే వారు దీనివలన అయ్యే అవకాశాల నష్టాన్ని సూచిస్తున్నారు. చదువుకొనే పిల్లల తల్లిదండ్రులకు పోలిస్తే వీరు ఆర్థికంగా చాలా క్లిష్టపరిస్థితుల్లో మత్స్యకారుల జీవనవిధానంలోకూడా మరీ కష్టమైన పరిస్థితులలో వున్నారు. చాలమంది వ్యవసాయ కూలీలు గానే ప్రధానంగా బ్రతుకుతున్నారు. దీనికి తోడు, వారి విపరీతమై ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితికి పిల్లల తోడ్పాటును తీసుకోవడం తప్పనిసరిగా మారింది. వీరికుటుంబాలు కూడా పెద్దవే. సరాసరి 5మంది వున్న కుటుంబాలకు పోల్చిచూస్తే వీరి కుటుంబాలు 6 లేక 6.5 సభ్యులతో వుంటాయి. పిల్లలు ఇంట్లో పసిపాపలను, తప్పటడుగులు వేసే పాపాయిలను చూచుకోవడానికై చదువు మాని వెనక్కు పిలువ బడుతారు.

## బాలలు కూలిపనులు

ఇంటింటికి వెళ్ళి చేసిన పరిశీలనలో 60శాతం పిల్లలు, ఉత్పత్తి పనులలో నిమగ్నమైనట్లు చెప్పారు. ఇందులో ఎక్కువమంది కుటుంబపు ఆర్థిక పరిస్థితిని ప్రత్యక్షంగా మెరుగుపఱచడానికి చేపలు పట్టడానికిగానీ, దానికి సంబంధంచిన పనుల్లోగానీ తోడ్పడుతున్నారు. వాడరేవులోని దాదాపు మత్స్యకారుల పిల్లలందరూ ఏదో ఒక విధంగా చేపలవ్యాపారంతో ముడిపడి వుంటారు. బాలురువలలూ, ఓడల పనిమాడడం, కుటుంబంలో పెద్దలకూ, తండ్రులకూ చేపలవేటలో తోడ్పడటం చేస్తారు. బాలికలు చేపల్ని దింపుకోవడం, వాటిని శుభ్రపరచి అమ్మటంలోనూ కూడా సహాయపడతారు. చదువుకోని పెద్దమొగపిల్లలు, తండ్రులతోనూ, కుటుంబంలోని పెద్దలతోనూ, చేపల వేటకు వెళ్తారు. చేపలు పట్టే ఓడలు మధ్యాహ్నం మూడు గంటలకు సముద్రంలో ప్రవేశిస్తాయి. మరునటిరోజు ప్రొద్దున దాదాపు 9 గంటలకు తిరిగివస్తాయి. పిల్లలకు ఏకధాటిలో 36గంటలు సముద్రం మీద వుండటం అసాధారణమవిషయమేమీకాదు. ఇలా పనిచేస్తున్న చిన్నబాబు అంటాడు, 'మేము సముద్రంలో కొన్ని గంటలకాలం

వుండవలసివస్తుంది, కొన్ని సార్లు 2 రోజుల తర్వాతే తిరిగివస్తాము. మా చర్మపురంగు మారిపోతుంది. పెద్దలు మాతో నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తారు. చేపల నిలువలు తక్కువైనప్పుడు చాలామంది పిల్లలు తమ తలిదండ్రులతో పాటు వేరు ప్రాంతాలకు వలసపోతూంటారు*.

దాదాపు 15 శాతం పిల్లలు విత్తనాలు నాటుకాలంలోనూ, పంటకోతల కాలంలోనూ, పద్ధతిప్రకారం కూలీలుగా పనిచేస్తారు. వాడరేవు ప్రాంతంలోని చదువు చాలించిన బాలికలలో చాలమంది వ్యవసాయ కూలీలుగానో, వేరుశనగ పంటకాలంలో వేరుశనగకాయల్ని ప్రోగుచేయడంలో సహాయం చేస్తూనో పనిచేస్తారు. చేపల వ్యాపారం తగ్గుముఖంలో వుండటంవలన చాలామంది పిల్లలు క్రమంగా వ్యవసాయ పరివార కూలి పనుల్లోకి ప్రవేశపెట్టి బడుతున్నారు.

## వెట్టిచాకిరీ చేస్తున్న బాలలు

క్షీణగతిలో ఉన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో, వేరుప్రదేశాలలో అవకాశాలు లేనందువలన తమ పిల్లలను రైయాట్లు అనబడే కామందుల దగ్గర, రైతులవద్ద పెట్టి చాకిరికి లేదా తాకట్టు పెట్టి డబ్బులు సంపాదిస్తున్నారు. తమ పిల్లలను పోషించలేని తల్లిదండ్రులు, లేదా ఆర్థిక ఇబ్బందులతో నిరాశానిస్పృహలతో వున్న తల్లిదండ్రులు, యజమానుల వద్ద పిల్లలను తాకట్టుపెడుతున్నారు. 2000 సంవత్సరంలో 10 నుండి 14 సంవత్సరాల పనిచేయుపిల్లల తాకట్టువిలువ 5,000 నుండి 10,000రూలు ఈ బాలలు వివిధ రకాలైన పనులను, సేవలను చేయవలసివుంటుంది. దీనికి తోడు కొంతమంది తల్లిదండ్రుల వారి పిల్లల్ని ఓడ స్వంతదారు దగ్గర పనినేర్చుకోనే నిమిత్తమైపెడతారు. దీనివలన వారు పాఠశాలకు వెళ్ళి చదువుకొనే అవకాశం కోల్పోవడమే కాక, వారికి తగిన కూలికూడా అందదు.

కొందమంది పిల్లలు ప్రత్యక్షంగా విత్తనాలునాటి, పంటకోతలపని చెయ్యకపోయినా, పొలాలలో చిన్న చిన్న పనులు చేస్తారు. ఉప్పు బాగుచేయడం, చేపల్ని కట్టలుగా

కట్టడం, చేపల అమ్మకం, వ్యవసాయకూలి పనులు, కట్టడపు పనులు, బేల్దారు పనులు వంటివి కూడా పిల్లలు చేస్తూంటారు. 14 నుండి 18 సం.వరకు వయసుకల చదువు చాలించిన పెద్ద పిల్లలు చాలామంది వ్యవసాయ కూలీలుగా విత్తనాలు నాటడం, నారు నాటడం, వంట కోత మొదలైన పనులను గ్రామానికి దగ్గరలోవున్న వరిపొలాలలొచేస్తారు. ఒకరోజు పూర్తిగా పనిచేస్తె 50 రూాలు. సగం రోజుకు 25 రూ.లు కూలి దొరుకుతుంది.

## పనులు ఆరోగ్యపరిస్థితులు

ఇక్కడి గ్రామాలలో చాలామంది బాలలు చేపలు పట్టడం, వ్యవసాయ కూలీలుగా పనిచేయడం వలన ఆరోగ్యపరమైన ఆపదలనెన్నో ఎదుర్కొంటున్నారు. మత్స్యకార్మికుల పిల్లల ఆరోగ్యపరిస్థితుల పై జరిపిన పరిశీలన ప్రకారము, ఇటువంటి బాలలు దీర్ఘమైన శక్తిలోపము వల్ల బాధపడుతున్నట్టుగ తెలిసింది. దీనికి తోడు చేపలు పట్టడంలో సహాయ పడే పిల్లలు శ్వాసనాళపు పైభాగపు రోగాలకూ చర్మవ్యాధులకూ గురవుతూవుంటారు.

## నిర్ధారణ

చీరాల మండలం లోని మత్స్యకారుల పిల్లలు తగ్గుముఖం లోవున్న జీవనోపాధి మరియు చాలీచాలని విద్యాపథకాలతో, ద్విగుణీకృతమైన బరువు బాధ్యతలతోబాధననుభవిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులో రాష్ట్రప్రభుత్వపు రాజనీతులు, వారికార్యక్రమాలు వారికి సహాయసహకారలను అందచేయ లేకపోవటం, ఈ బాలలకు మరీ అనానుకూలంగావుంది. చాలా కార్యక్రమాలు పేదవారికి, అతితక్కువ జీవన ప్రమాణాలలోవున్నవారికీ సహాయ పడడానికేనని రూపొందించపడినా అని ఈ జాతివారి పరిస్థితులు వారు పనిచేయు లేదా నివసించు పరిసరాలను అనుసరించి వుండడం విస్మరిస్తున్నాయన్నది సత్యం. ఈ కారణంగా, ఈ కార్యక్రమాలు తగినంత ప్రమాణాలలో నెరవేరకపోవడమేకాక, ఈ దురదృష్టపు బాలలకు చదువుకోవడానికి, నేర్పరితనం పెంపొందించుకోవడానికీ

తప్పనిసరిగా వీలు కల్పించవలసిన మార్గాన్ని త్రోసివుచ్చుతున్నది. ఈ బాలల జీవితాలు, పరిస్థితులు ఒకప్పుడు సంప్రదాయ బద్ధమైన జీవనోపాధితో పూర్తిగా సమన్వితమైవుండేది. కానీ పరంపరగావున్న జీవనోపాధి నష్టపోవడం లేదా దిగజారిపోయిన పరిస్థితులలో ఈ బాలలు వీటినుండి విముక్తులవడం అటుంచి వారు ఇంకా దారి తెన్నూ లేని హానికరమైన వాతావరణంలోవున్నట్టి , అన్యమైన కొత్త ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకొని పోతున్నారు పిల్లలను కూలీలుగానూ వెట్టి చాకిరీకిగానూ పంపే విధానం అధిక మవుతూండడం దీనికి నిదర్శనంగా నిలుస్తూంది.

కొంతమంది బాలలు వాళ్ళతల్లిదండ్రులననుసరిస్తూ విద్యయొక్క అవసరాన్ని, ప్రశ్నార్థకమైన విలువలనూ గురించి వాళ్ళ అభిప్రాయాలును తెలువగా చాలామంది పిల్లలు చదువుకోవాలనే కోరికను వెలిబుచ్చారు. చాలామంది బాలలు ఎలుగెత్తి విశదీకరించినట్టుగానే, చేపలు పట్టడం, చాలా కఠినమైన, శ్రమకుతగినంత రాబడిలేని చాలా కష్టతరమైన వృత్తి. వారు చదువుకొని, చేపలవ్యాపారం చేపట్టకుండా వేర్వేరు వృత్తులలో ఉద్యోగాలు సంపాదించాలని కోరుకుంటున్నారు. అయినా విద్యనుగూర్చి ఇంతటి బలీయమైన ఆసక్తి కలిగివున్నా కూడా ఈ నష్టజాతకులైన బాలలలో అధిక సంఖ్యాకులు విద్యనుపొందలేక పోతున్నారు.

దీనిఫలితంగానే పిల్లలు రెండింతల బరువు బాధ్యతలను మోస్తున్నారు. ఒకటి వారు వెట్టిచాకిరీకి, కూలీలుగానూ వాడుకోబడడం మరియు రెండవదిగా సమగ్రమైన సమర్థవంతమైన విద్యాప్రమాణాలను పొందగలిగిన హక్కును కలిగివుండికూడా వాటిని పొందలేక పోవడం.

# సిఫారసులు

## I. ప్రాథమిక విద్యాకార్యక్రమాలలో రాష్ట్రప్రభుత్వపు భాగస్వామ్యాన్ని హెచ్చించుట

ఒక సంఘంలో లేదా సమాజంలో పాఠశాలలను కేంద్రక విద్యాలయాలుగా స్థాపించడానికి, వాటిని నిలకడగా సార్థకవంతమగునట్లు పనిచేయించడానికి, రాష్ట్రప్రభుత్వము, సమాజము, అధ్యాపకులు ఒకరితోనొకరు కలిసి ప్రయత్నించడం అతిముఖ్యమైనది. పాఠశాలలు, విద్య, రాష్ట్రానికీ లేక సమాజానికి ఏ ఒక్కరికో చెందిన బాధ్యతగా ఇకపై ఏ మాత్రమూ భావించరాదు. సామూహిక ప్రాథమిక విద్య కొఱకు రెండూ కలిసిన మధ్యమార్గమునననుసరించవలెను. రాష్ట్రప్రభుత్వం పాఠశాలలకై ఎక్కువగా నిధులను కేటాయించడమేకాక, వాటి నిర్వాహణను కనిపెట్టి వుండటంలో కూడా హెచ్చు ఆసక్తిని చూపవలెను. విద్యను అందులోనూ ప్రాథమిక విద్యను విస్తారమైన, అధికకాలం మనుగడవుంటే అభివృద్ధికి పునాదిగా రాష్ట్రం గ్రహించడం తప్పనిసరి. ప్రాథమిక విద్యావిభాగంలో కీలక పాత్ర నిర్వహించడం రాష్ట్రానికి చాలా ముఖ్యమైన విషయంగా గుర్తించాలి, వ్యాపారరంగాన్ని ప్రాథమిక విద్యా రంగానికి మారు రంగంగా రాష్ట్రం గుర్తించ కూడదు.

## II. అకేంద్రీకృతమైన పాఠశాల పరిపాలన విధానాన్ని బలపరచడం

పంచాయితీలు, విద్యాసమితులవంటి అకేంద్రీకృత విధానాలు ప్రస్తుతం ప్రాథమిక విద్యావిధానపు సమస్యలను అత్యవసరంగా పరిశీలించవలసివుంది. ఆ సంఘాల సదస్యులందరికీ ఇటువంటి విధానాలను గురించిన శిక్షణను ఇవ్వవలసివుంది. అందులో వారికి సమావేశాలను ఏర్పాటుచేసే వారిహక్కును గూర్చి

ప్రధానోపాధ్యాయులే సమావేశం ఏర్పాటు చేయవలసివుంది అని చెప్పివుండకుండా, కార్యాలయ పత్రాలను తరచి చూడడం, అధ్యాపకులను జవాబుదారీగా వుంచడం మొదలైనన సమాచారన్ని వ్యాపింపచేయాలి. కేవలం పాఠశాలలో స్వతంత్ర్య దినోత్సవాలు, రిపబ్లిక్ దినోత్సవాలు ఏర్పాటు చేయడమే కాక పాఠశాల నిర్వహణలో తమ వంతు పాత్రను సార్థకంగా నిర్వర్తించేందుకు తగిన శిక్షణ నివ్వాలి. తరగతి గదులు, ప్రహరీగోడలు, మరగుదొడ్లు త్రాగునీరు మొదలైన పాఠశాల వనరులను తనిఖీచేయడం, సంరక్షించడం వంటి సదస్యుల హక్కులకు ప్రాముఖ్యం ఇవ్వాలి. దీనికితోడు పాఠశాల అభివృద్ధి కొరకై మొత్తంవారి సమాజం అంతా పాటుపడవలసిన అవసరం గురించి సదస్యులందరి దృక్పథంలో మార్పు రావలసివుంది. బాలల హక్కులు సామాజిక ఆర్థిక పరిస్థితులను గూర్చి పాఠశాలకు రానీయని బాల కార్మికులు, బాల్యవివాహాలవంటి వారి జాతి సంస్కృతి అలవాట్ల గురించి సదస్యులు తెలుసుకొనివుండాలి. అంతేకాక పాఠ్యపుస్తకాలు, ధాన్యం, బోధన ఉపకరణాల వంటి పాఠశాల వనరులు సమయానుకూలంగా సరఫరా కానప్పుడు ఆ సమస్య గురించి ఫిర్యాదు చేయించడానికి, వెంటబడి సరఫరా చేయించడానికి, శిక్షణ నివ్వాలి. పిల్లలు చదువు చాలించే పద్ధతిని అడ్డుకోవడానికి వేర్వేరు ప్రాంతాలలోని వేర్వేరు పాఠశాలలు అనుసరించిన విజయవంతమైన కార్యక్రమాలు ఇటువంటి శిక్షణకు ఉదాహరణలుగావుండాలి. ఈ శిక్షణ అనుభవసాధ్యమైన అనుసరణీయమైన విధానాలను కనుగొనడంలో కూడా సహాయపడాలి.

## III. పాఠశాలలు సంఘాలు దైనందిక కార్యక్రమాలు

ఒక సంఘానికి సంబంధించిన పరిసర ప్రాంతపు వ్యవసాయపు వృత్తిపరమైన మరియు ఆచారవ్యవహారాల కార్యక్రమాలు సాధారణంగా పాఠశాల దైనందిక కార్యక్రమాలతో సంఘర్షణ పడుతూండటంవలన, ఒక ప్రాంతానికి ఆ ప్రాంతంలోని వారి కార్యకలపాలతో సరితూగి సమకూరే టట్టుగా అక్కడి పాఠశాల దైనందిక కార్యక్రమాలు రూపొందించుకోవడానికి వీలు కల్పించాలి. బాలలను అటువంటి కార్యక్రమాలలో పాలుపంచుకోవడానికి వీలు కల్పించి, ఈ పద్ధతిని ప్రాంతీయ విజ్ఞానాన్ని నిలుపుకొని, గుర్తింపును పొందే ఒక విధానంగా చూడగలగాలి.

ఇటువంటి ప్రాంతీయ సంఘ నిర్ణీతమైన పాఠశాలల కార్యక్రమాలను రూపొందించడానికి బ్లాకుల వారీగా మార్పులను, చేర్పులను పెంపొందించ గలగాలి. బ్లాకులేదా జిల్లా నిర్ణీత పాఠశాల కార్యక్రమాలు, నిర్దేశింపబడిన పాఠశాల యొక్క కనిష్ఠ గరిష్ఠ పనిచేయు దినాలతో రూపొందింప బడాలి. ఇటువంటి సంఘ ఆధారిత కార్యక్రమాలు చదువు చాలించడాన్ని ఆపడమేకాక, పాఠశాలలు సంఘవిజ్ఞానము వృత్తుల మధ్యదూరాన్ని సంకుచింపచేస్తుంది.

## IV. అధ్యాపకుల శిక్షణ దృక్పథాన్ని మార్చడం

ప్రస్తుతం అధ్యాపకుల శిక్షణ వారిని ఎంపికచేసేవిధానాన్ని పరిశీలించవలసిన అవసరం ఎంతైనావుంది. పాఠశాలను ఆకర్షవంతమైన ప్రాంగణంగా తీర్చిదిద్దడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, కార్యక్రమాలన్నీకూడా, అధ్యాపకులను విద్యావిధానంలో అనుకూలమైన కార్యకర్తలుగా వ్యవహరింపచేయడాన్ని ప్రముఖంగా గుర్తింప గలగాలి. అధ్యాపకులు, తల్లిదండ్రుల పిల్లల సామాజిక సాంస్కృతిక నేపథ్యాన్ని అవగాహన చేసుకొని చైతన్యాన్ని కలిగివుండాలి. నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల సంస్కృతి సమస్యలకు అధ్యాపకులు స్పందించక పోగా, విద్యావకాశాలను కాలదన్నే వారి బాల్యవివాహాలు, అస్పృశ్యత, వెట్టచాకిరివంటి కట్టుబాట్లను సహిస్తూవచ్చారు. శిక్షణ రాజనీతులు రెండూ ఈ పరస్పర విరుద్ధమైనవైఖరిని మార్చుకోవాలి. తల్లిదండ్రుల సంస్కృతి వ్యక్తిత్వపు పట్ల ఓర్పుతోవ్యవహరించి స్పందించడం అధ్యాపకుల శిక్షణాకార్యక్రమాలో విలీనం కావాలి. అయినా కూడా బాల్యవివాహాలు లింగవివక్షత, చదువు పట్ల తల్లిదండ్రుల నిర్లక్ష్యము వంటి వారిసమాజిక కట్టుబాట్లను వారి వ్యక్తిగత కారకాలు గాను, ఉపాధ్యాయులకు సంబంధించిన విషయాలుగాను భావించకుండా అంతేకాక వీటిని శాస్త్రసమ్మతమైన క్షమింపదగిన కారకాలు గా కూడా చూడదగదన్న ప్రాముఖ్యాన్ని వారి శిక్షణ చూపగలగాలి.

వివిధ రకాలైన శిక్షణాశాస్త్రాలు ఉపాధ్యాయవిద్యార్థుల చురుకైన సంబంధాలమార్పిడి మొదలైనవి ప్రవేశపెట్టాలి. అధ్యాపకులు ఉన్నతంగాను, విద్యార్థులు నీచంగానూ చూడబడటం, పిల్లలను అణచివేయటం, అదుపులో వుంచటం, శారీరకంగా హింసించటం, వంటివి విస్మరించుకోవాల్సిన సమస్యలలో కొన్నిమాత్రమే.

అధ్యాపకులను ఎంపికచేసేపద్ధతి, వారిని సంఘానికి బాధ్యతాపరుల్ని చేస్తూ, ఆయాసంఘాలు ఈ ఉపాధ్యాయులను నమ్మకంతోనూ మర్యాదలోనూ ఆదరించే విధంగావుండాలి. విద్యాశాఖ ఉపాధ్యాయులను, ఒక సంవత్సరకాలం వారిసంఘంలో వుండడానికి పంపాలని, ప్రాంతీయ నివాసుల సలహా సంవత్సరాంతంలో ఆ సంఘపు పాఠశాల సభలోని సదస్యులు ఆ వ్యక్తిని ఇష్టపడితే మాత్రమే ఆపరిశోధనలోవున్న ఉపాధ్యాయుని ఆ సమాజపు పాఠశాలలో క్రమబద్ధంగా అతనిని ఉద్యోగములో వుంచవచ్చు.

## V. ప్రాంతీయవిజ్ఞానము విద్యార్థుల కార్యక్రమాల అభివృద్ధి

విద్యార్థుల దైనందిక కార్యక్రమంలో ప్రాంతీయ విజ్ఞానాన్ని విలీనంచెయ్యాలి, తల్లిదండ్రుల బాలల భాగస్వామ్యం హెచ్చుగావుండి, అవిజ్ఞానాన్ని వ్యాపింపచేయగలగాలి. ఎంతోమంది తల్లిదండ్రులు చేపలు పట్టేవిధానంలోని ప్రక్రియలు, మెళకువలు వంటివివిధ రకాలైన ప్రాంతీయ విజ్ఞానాలలో నిష్ణాతులైవుంటారు. మత్స్యకారులు కాని సంఘసదస్యులెందరికో అరణ్యాలు వ్యవసాయం, జానపద ఔషధాలు , మూలికలు మొదలైన వాటి గురించిన జ్ఞాన సంపద వుంటుంది. ఇటువంటి తల్లిదండ్రులను పాఠశాలలోని బోధనా నేర్పరి కార్యక్రమాలలో పాల్గొనమని ఆహ్వానించడమే కాక వారిని విజ్ఞానాన్ని పంచిపెట్టే సాధకులుగా కూడా వారి పాత్రను క్రమపద్ధతిలో పెంపొందించవచ్చు.

## VI. పాఠశాలల తనిఖీ మరియు పరిశీలనా పద్ధతులను మెరుగు పరచుట

విద్యా శాఖ తనపాత్రను ఎక్కువ చురుకుగాను జాగ్రత్తగానూ నిర్వహించవలసివుంది. ప్రభుత్వ పాఠశాలలు క్రమబద్ధంగా తనిఖీ చేయబడడంలేదు. పాఠశాల వనరులను హాజరు పద్ధతిని ఉపాధ్యాయుల వ్యవహారాలను దస్తావేజు, పత్రాలను సంరక్షించు విధానాలను పాఠశాల సాధారణ పనితీరును. విద్యాశాఖ చాలా క్రమ బద్ధంగా తనిఖీ చేయవలసిన అవసరంవుంది. దీనికితోడు విద్యాశాఖ ప్రభుత్వపు ప్రభుత్వేతర పాఠశాలలన్నింటికి మార్గదర్శకంగా వ్యవహరించి వారి బోధన నేర్పు పద్ధతుల గూర్చి సరికొత్త పాఠ్యాంశాల గూర్చి, బాలలను ఆదరించే

విధానం గూర్చి వాటి సమర్థతను అంచనావేసి ఆయాసంఘాలు పాఠశాలల పరస్పర వ్యవహారలను ప్రోత్సాహపరచవలసివుంది.

పాఠశాలలకు కేటాయించబడిన సరంజామా, సామగ్రి సమయానుకూలంగా అందకపోవడాన్ని ప్రాంతీయంగా ఎన్నుకోబడిన సంఘాలు సరిచూంచే యంత్రాంగాన్ని విద్యాశాఖ రూపొందించవలసివుంది.

## VII. బాలలకై విషమ పరిస్థితుల నిధి

కుటుంబంలో విషమ పరిస్థితుల వలన కానీ, తల్లిదండ్రులలో ఒకరు, అందులోనూ తండ్రి చనిపోయినప్పుడుకానీ బాలలు చాలమట్టుకు చదువు చాలిస్తూంటారు. సహాయసహకారాలు ముఖ్యంగా ధనసహాయంకానీ ఇతర్రత్రా సహాయంకానీ అటువంటి పిల్లలకు అందచేస్తే, వారు చదువు కొనసాగించడానికి సాధ్యపడుతుంది. వివిధ గ్రామ పంచాయతీ సదస్యులుకానీ, విద్యాసమితి సదస్యులుకానీ, అధ్యాపకులుకానీ దరఖాస్తు చేసే విధంగా ఒక బాలల విషమ పరిస్థితుల నిధిని బాలలకై అందుబాటు లోవుండాలి.

## VIII. పాఠశాలలకు బ్లాకుల పరిధిలో బహుమానాలు

పాఠశాలల ప్రమాణాలు, సార్థకతలు పెంపొందించడానికి వార్డు మండలాల పరిధిలో బహుమతులను ప్రవేశపెట్టాలి. వాటి పని తీరును బట్టి హాజరు సంఖ్యలను బట్టి, వనరులను సంరక్షించుకోవడాన్ని బట్టి, ఉపాధ్యాయుల నిధి నిర్వహణను బట్టి, విద్యార్థుల సాధనను బట్టి పాఠశాలల ఔన్నత్యాన్ని  అంచనా వేయవచ్చును. ఈ బహుమతులను గురించిన వార్తలను బహిరంగంగా తెలియ పరచవలెను. ఇది పాఠశాలల యోగ్యత ప్రమాణాలు స్థిరపడడానికి ఒక యంత్రంగా పనిచేస్తుంది.

## IX. అకేంద్రీకృతమైన విషయసంగ్రహం

పాఠశాలలకు సంబంధించిన వివిధ విషయాలు వార్తలు, పోటి ప్రవేశ సాధనాలు, పనితీరు, వనరుల అవసరాలు చదువు చాలించిన బాలల సంఖ్యాప్రమాణాలు మొదలైనవి సమీకరించి బ్లాకులలో అకేంద్రీకృత పరిధిలో నిలువవుంచవలెను.

వనరుల కేటాయింపు, తనిఖీలు, ఇతర సహాయ సహకారాలను అత్యవసరంగా కావలిసినవారికి అనుకూలతలు వసతులు లేని ప్రాంతాలకు పంచిపెట్టడంలో ఈ విషయసంగ్రహంవల్లముందు వెనుకలు నిర్ణయించవచ్చు. చాలా తక్కువ ప్రమాణాలలో నమోదు కావడం, హాజరుకావడం, ఆ పాఠశాలల సామాజిక ఆర్థిక పరిస్థితుల నేపథ్యాన్ని పాఠశాలల తక్కువ స్థాయిసాధనకు కారణాలుగా చేర్చిచూపాలి. ఈ విషయ సేకరణను ప్రధానోపాధ్యాయులవివరణలు, అకేంద్రీకృత సమితుల ద్వారా 6నెలలకొక సారి సమీకరించాలి. ఈ విధంగా సమీకరించిన విషయాలు పాఠశాలలు ప్రాంతీయ పరిధులలోకూడా అదే విధంగావుండాలి.